ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 21, 2026 | సంపుటి - 22 | సంచిక 119 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




### సినిమా టిక్కెట్ రేట్లు పెంపుదలపై
## హైకోర్టు ఆగ్రహం
**హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆనంద్‌కు నోటీసులు**

సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచు కునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది.

2

### చలాన్ల వసూళ్ల కోసం
## వేధించొద్దు
**ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, నినాదం:**



వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది.

2

### జాతీయ గీతాలాపనకు
## నిరాకరణ
**తమిళ అసెంబ్లీ నుంచి నిష్క్రమించిన గవర్నర్**



తమిళనాడు శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్.ఎన్.రవి నిష్క్ర మించారు. ఈ ఏడాది శాసనసభ తొలి సమావేశం మంగళవారం ప్రారంభం కాగా తన ప్రసంగాన్ని చదవ కుండానే ఆయన వాకౌట్ చేశారు.

2

# తెలంగాణ రైజింగ్‌లో భాగస్వామ్యం అవ్వండి

- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం
- పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి
- "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

- ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ




**దావోస్, జనవరి 20, (నినాదం):**

"ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.

▸▸తరువాయి 2లో..

# ఇసుకాసురుల చెరలో గ్రావిటీ కెనాల్..!

- నిబంధనలకు తిలోదకాలు
- ప్రశ్నార్ధకమవుతున్న కెనాల్ భవిష్యత్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ జనవరి 20, (నినాదం):**



గత ప్రభుత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని గ్రావిటీ కెనాల్ ఇసుకాసురుల చెరలో చిక్కి విలవిలలాడుతుంది. ఇసుక మాఫియా సాగిస్తున్న అక్రమ రవాణా దాటికి ఈ కెనాల్ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. నిబంధనలు బేఖాతర్ చేస్తూ నిత్యం వందలాది ఇసుక లారీలు కెనాల్ నుంచి వెళుతుండటంతో రైతాంగానికి వరప్రదాయినిగా ఉండాల్సిన కెనాల్ విధ్వంసానికి గురవు తుంది. కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం నుండి అన్నారం సరస్వతి బ్యారేజ్ కు కనెక్టివిటీ కెనాల్ ను నిర్మించారు. కాగా ఈ కెనాల్ ను ఇసుకా సురులు రోడ్డు మార్గంగా భావిస్తూ ఇసుక లారీలను నడిపిస్తూ కెనాల్ ధ్వంసానికి పాల్పడుతున్న ఇరిగేషన్ శాఖ తమకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

2

## భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం
**కారును ఢీకొన్న కంటెయినర్**
**ప్రమాదంలో నలుగురు దుర్మరణం**



నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్ల వారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచే సుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు` కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.

2

# దావోస్‌లో తెలంగాణ బృందం బిజీ

**ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం రేవంత్ | జ్యూరిక్ చేరుకున్న రేవంత్‌కు ప్రవాసుల ఘనస్వాగతం**

ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో సీఎంకు ప్రవాస తెలంగాణ వాసులు ఘనస్వాగతం పలికారు. జ్యూరిక్ నుంచి రేవంత్ బృందం దావోస్‌కు వెళ్లనుంది. అక్కడ నాలుగురోజుల పాటు సమావేశాల్లో పాల్గొననుంది. వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు.

**సమావేశాల్లో సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్,జనవరి20(నినాదం):**

తెలంగాణ రైజింగ్ 2047' రోడ్ మ్యాప్‌తో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను రేవంత్ వారికి వివరించనున్నారు. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు`2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం .. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం ప్రతినిధి బృందానికి జ్యూరిక్ విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. దావోస్ సదస్సులో మొదటి రోజు వివిధ రంగాలకు చెందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో జరిగే సమావేశంల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. తెలంగాణ రైజింగ్`2047 రోడ్ మ్యాప్‌ను ఈ ఆర్థిక సదస్సులో పారిశ్రామిక వేత్తలకు ఈ సీఎం ప్రతినిధి బృందం వివరించనుంది.

▸▸తరువాయి 2లో..





## ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం
**ఐదు నిముషాల ఆలస్యానికి బోర్డు ఆమోదం**

ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిం చాలని నిర్ణయం తీసుకున్నది. ఇదే నిబంధన నిరుడు అమలుకాగా, ఈసారి అమలు చేయనున్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. 9లక్షలకు పైగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు.

2



2

### భారత్ ఫ్యూచర్ సిటీ
## అభివృద్ధికి తోడ్పాటు

- బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాలయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం

# ప్రజాస్వామ్యానికి సవాళ్లు విసురుతున్న కార్పొరేట్ శక్తులు

- సరికొత్త సందేశాన్ని ఇచ్చిన సాయుధ పోరాటం
- లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యత
- సిపిఐ జాతీయ సెమినార్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క

**ఖమ్మం, జనవరి 20(నినాదం):**

ప్రజాస్వామ్యానికి కార్పొరేట్ శక్తులు సరికొత్త సవాళ్లు విసురుతున్నాయని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల చేతిలో బంధీగా మారిందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. మతాన్ని అడ్డుపెట్టుకుని లబ్ది పొందేందుకు కార్పొరేట్, ఫాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్లో జరిగిన సెమినార్లో భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

▸▸తరువాయి 2లో..




2

### ప్రశాంతంగా ముగిసిన
## టెట్ పరీక్షలు
30న కీ విడుదల చేయనున్నట్లు వెల్లడి




# సిట్టు.. లట్టు.. పొట్టుకు భయపడం

- సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం
- ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, జనవరి20(నినాదం):**

కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయప డమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృధా చేశారని అన్నారు.

▸▸తరువాయి 2లో..



### ఫోన్ ట్యాపింగ్
## దోషులకు శిక్ష తప్పదు
**చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు**
**కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్**

**కామారెడ్డి, నినాదం:**



ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు.

2

# పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి

5 విశేషాలు

పలు సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పై ఐబీఎం సీఈవోతో చర్చ
మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు
యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ




స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు బిజీగా ఉన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. దావోస్‌లో చంద్రబాబు స్పెషల్ అట్రాక్షన్గఆ నిలిచారు. గతంలో తనతో ఉన్న ఉన్న పరిచయాలతో ఆయన పలు కంపెనీల ప్రతినిధులతో వెంటవెంటనే చర్చలు మొదలు పెట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల అధినేతలతో భేటీ వరుస భేటీలు అయ్యారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## దిశా సమావేశంలో ఎంపీ ధర్మపురి అర్వింద్... పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం) :**





ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ, ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాల న్నారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో ద్వితీయ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు. కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలు చేరుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దిశా కమిటీ సభ్యులు కోరగా, సీ.జీ.జీ ఆధ్వర్యంలో ఇసుక తొలగింపు ప్రక్రియను త్వరలోనే జరిపిస్తామని, తద్వారా రైతులకు తోడ్పాటును అందించడమే కాకుండా జిల్లా యంత్రాంగానికి నిధులు కూడా సమకూరుతా యని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇదిలాఉండగా, ఆయా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి మంజూరీలు లభించిన నేపథ్యంలో నిర్మాణ పనులు జరిపించే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా స్థల సమస్య నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలను కూడా కేటాయించడం జరిగిందని, నిధులు అందుబాటులో ఉన్నందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. అభివృద్ధి పనుల కోసం కేటాయించబ డిన స్థలాలు కబ్జాకు గురైతే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ధి పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 851 మందికి మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం గురించి సామాజిక, ప్రసార మాధమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని, కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని, మడిగెలను సబ్ లీజ్‌కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నా రని అన్నారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు, లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాగా, పులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడికక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ధోన్ పాల్‌లో నూతన నర్సరీ ఏర్పాటుకు సర్వ సన్నాహాలు

**ఆర్మూర్, జనవరి 20 (నినాదం):**

మోర్తాడ్ మండలంలోని దోనుపాల్ గ్రామంలో నూతన నర్సరీ ఏర్పాటుకు, గ్రామస్తుల కోరిక మేరకు నూతన నర్సరీ ఏర్పాటుకై స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు ముత్యాల భాజమ్మ రాములు, కోరం సాయిరాం లు మంగళవారం రోజున ప్రత్యేక చొరవ తీసుకొని, పాత వెంకటేశ్వర మందిరం ముందుగల ప్రభుత్వ స్థలంలో నూతన నర్సరీ ఏర్పాటుకై జెసిబి ని ఏర్పాటు చేసి ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు, రాళ్లు రప్పలు, చెత్త చెదారం దగ్గరుండి తొలగింప చేశారు. గతంలో నిర్మించిన తెలంగాణ హరితహారం నర్సరీ అతి చిన్నదిగా ఉండడం, మొక్కలు పెంచేందుకు అణువుగా లేకపోవడంతో, ప్రభుత్వ స్థలంలో అతిపెద్ద నూతననర్సరీ ఏర్పాటుకై ఆ ప్రాంతంలో చదును సైతం చేయించారు. అంతేకాకుండా నూతనంగా నిర్మిస్తున్న నర్సరీ లో మొక్కల పెంపకానికి అనువైన రెండు బోర్లు పుష్కలంగా నీటితో ఉన్నాయని, దీంతో గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా, అధిక సంఖ్యలో మొక్కలు ఏర్పాటు చేసి, మొక్కలను గ్రామంలో అందరికీ ఉపయోగపడేలా భారీ సంఖ్యలో నాకెందుకు ఉపయోగపడేలా నూతన నర్సరీని సర్వం సిద్ధం చేశారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడమే కాకుండా, స్వచ్ఛమైన గాలి అందించే చెట్లను మాత్రమే, నర్సరీలో పెంచి, గ్రామంలో అన్ని వీధిలో,అన్ని రోడ్ల గుండా నాటి సంరక్షిస్తామని సర్పంచ్ ముత్యాల బాజమ్మ రాములు, ఉప సర్పంచ్ కోరం సాయిరాం లు కృషి చేయడం పట్ల గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ పనులను చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఎఫ్ టి ఓ, తదితరులు, పాల్గొన్నారు.



## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 11 మంది

### ఐదుగురికి జైలు శిక్ష

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం):**

మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం మంగళవారం ట్రాఫిక్ సి ఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దీన్ ఎదుట హాజరుపరిచారు. 11 మందికి ఒక్కొక్కరికి 10 వేల చొప్పున 1,10,000 జరిమానా విధించగా వారిలో ఐదుగురికి పట్ల శ్రీకాంత్, బుక్య రామ్ కిరణ్, చిన్నోల కృష్ణ, గంగన్న గారి గోవర్ధన్ గౌడ్, మెగావత్ సుదల్ లకు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు.

## మహిళలకు అండగా ఐద్వా



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం):**

మహిళలు ఎదురుకుంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ మహిళలకు ఐద్వా అండగా ఉంటుందని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత ప్రజాతంత్ర 14 జాతీయ మహాసభల సందర్భంగా ఐద్వా జండా ఆవిష్కరించారు. అలాగే బెలూన్స్ పై ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయండి అని రాసి చిన్నపిల్లలతో ప్రదర్శించంపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం దేశంలో అనేక రకాలుగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్రమాలు చేస్తూ మహిళలకు అండగా నిలిచిందన్నారు. ఈ నెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరగబోయే 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఐద్వా మండల కమిటీ సభ్యులు నస్రత్ లక్ష్మి , దూర్పతి బాయ్ శమ్మ, హసీనా బేగం, కవిత, కల్పన, సరిత, గంగమణి, రజియా, చాంద్ బి, పద్మ తదితరులు

## అర్బన్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం) :**



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 16, 17, 37, 38, 39, 21, 44, 46 వ డివిజన్లో పరిధిలో నీ పలు ప్రాంతల్లో టి యు ఎఫ్ ఐ డి నిధుల కింద డివిజన్ కు కోటి రూపాయలు చొప్పున అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన అర్బన్ ఎమ్మెల్యేకి ప్రతి డివిజన్లో అడుగడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ కాలనీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లో ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అర్బన్ నియోజకవర్గం ప్రజలు మద్దతు పలికి బిజెపి పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఏఇ లు శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

## మొండికుంటలో డ్రైనేజీ ఆక్రమణలపై చర్యలు

### షాపు యజమానులకు నోటీసులు జారీ

**అశ్వాపురం, జనవరి 20 ( నినాదం)**



మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ మార్గాలను దాటి అనధికారికంగా ఆక్రమణలు చేపట్టిన షాపు యజమానులపై గ్రామపంచాయతీ అధికారులు చర్యలు ప్రారంభించారు. డ్రైనేజీపై షాపులు, స్టాల్లు ఏర్పాటు చేయడం వల్ల పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు.ఈ నేపథ్యంలో మొండికుంట గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణలు చేసిన షాపు యజమానులకు నోటీసులు జారీ చేశారు. డ్రైనేజీ మార్గాన్ని ఐదు రోజులలో ఖాళీ చేయాలని, పాదచారులకు ఆటంకం కలగకుండా చూడాలని నోటీసుల్లో స్పష్టం చేశారు.డ్రైనేజీ ఆక్రమణల వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోవడంతో పాటు రోడ్డు ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు. నిర్ణీత గడువులో ఆక్రమణలు తొలగించని పక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.

## మొక్కలే ఆమెకు మిత్రులు... పచ్చదనమే పద్మావతి ఆనందం

**అశ్వాపురం, జనవరి 20 ( నినాదం)**

మొక్కలంటే ఆమెకు అపారమైన ప్రేమ. ప్రతి కార్యక్రమానికీ మొక్క నాటడమే తన ఆనందంగా భావించే వ్యక్తిత్వం యూ.డి.సి పద్మావతి గారి ప్రత్యేకత. కార్యాలయ బాధ్యతల మధ్యనూ పర్యావరణ పరిరక్షణను తన జీవిత భాగంగా మలుచుకున్న పద్మావతి, నేటి తరం ఆదర్శంగా నిలుస్తున్నారు. ఏ కార్యక్రమమైనా సరే.. జయంతి అయినా, వర్ధంతి అయినా, వ్యక్తిగత ఆనంద సందర్భమైనా.. మొక్క నాటడమే ఆమెకు నిజమైన సంతోషం. "మొక్క నాటితేనే ఆ కార్యక్రమానికి పూర్తి అర్థం వస్తుంది" అన్న భావనతో ఆమె ముందుకు సాగుతున్నారు. మొక్కలోనే జీవం, భవిష్యత్తు, ఆనందం ఉన్నాయని ఆమె నమ్మకం.



(మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో) యూ.డి.సిగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ కార్యాలయంలో సేవలందిస్తున్న పద్మావతి, తన కార్యాలయం పరిసరాలను పచ్చదనంతో కళకళలాడేలా మార్చారు. ఖాళీ ప్రదేశం కనిపిస్తే చాలు.. అక్కడ ఒక మొక్క నాటడం ఆమె అలవాటు. ఆ మొక్క పెరుగుదలను గమనిస్తూ, నీరు పోసి, సంరక్షణ చేస్తూ తన మనసుకు శాంతిని పొందుతారు.సహచర ఉద్యోగులు, స్థానికులు కూడా పద్మావతి గారి పర్యావరణ ప్రేమను ప్రశంసిస్తున్నారు. "మొక్క నాటడం అంటే ఒక జీవాన్ని పెంచడం, రేపటి తరాలకు గాలి, నీడ అందించడం" అంటూ ఆమె చెప్పే మాటలు ఎంతో మందిని ప్రేరేపిస్తున్నాయి.ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ అవసరం అత్యవసరమైన ఈ సమయంలో, పద్మావతి లాంటి మొక్కల ప్రేమికులు సమాజానికి వెలుగు దీపాలుగా నిలుస్తున్నారు. మాటలతో కాకుండా చేతలతో పచ్చదనాన్ని పెంచుతున్న ఆమె సేవలు నిజంగా అభినందనీయం.





## ఆరోగ్య మహిళా ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం

### 59 మందికి గర్భస్థ సమస్యలు, 131 మంది గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు

### ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 20( నినాదం)**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రత్యేక ఆరోగ్య, వైద్య శిబిరం విజయవంతమైనట్లు డిప్యూటీ సూపరెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి మహిళ జీవితకాలం ఆరోగ్యంగా ఉండుటకు ముందస్తుగా వారి సాధారణ ఆరోగ్యం, గర్భాశయ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ వైద్య బృందం వచ్చిన 190 మంది మహిళలకు పలు ఆరోగ్య, వైద్య పరీక్షలు నిర్వహించారు.59 మందికి గర్భస్థ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.వీరికి ప్రత్యేకంగా మూత్ర రక్త పరీక్షల తో పాటు అల్ట్రా సౌండ్ స్కానింగ్, గర్భాశయపు క్యాన్సర్, మూత్ర,రక్త పరీక్షలు నిర్వహించారు.చికిత్స తో పాటు అందుబాటులోని మందులు ఆస్పత్రిలో ఉచితంగా అందజేశారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండేటట్లు స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శృతి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ కావ్య డాక్టర్ సుదీప్తి, డాక్టర్ మని, డాక్టర్ శిరీష వారిని పరీక్షించి పలు సూచనలు చేసి, చికిత్స అందించారు. ప్రతి గర్భిణీ సుఖ ప్రసావం పొందే విధంగా చర్యలు తీసుకున్నారని.గర్భస్థ సమయంలో,ప్రసవ సమయంలో, ప్రసవానంతరం ఆరోగ్య జీవితం ఉండేందుకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. గర్భస్థ సమయంలో 102 అంబులెన్స్ ప్రతి గర్భిణీ వినియోగించుకోవాలని సూచించారు.పురిటి నొప్పులు వచ్చినప్పుడు, ఫిట్స్, బిపి, ఇతర ఆరోగ్య అత్యవసర సమయంలో రవాణాకు గర్భిణీలు తప్పనిసరిగా 108 అంబులెన్స్ సేవలు ఉచితంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించు కోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, హెడ్ నర్స్ పద్మ,నర్సింగ్ అధికారులు ఎం.ఆనంద్, లలిత,రజిత,పద్మ, చిన్న చిన్నమ్మ, సుబేదా, పద్మావతి,రేణుక హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి,సుజాత, అనితా, జ్యోతి, విజయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ దేశాన్ని అమ్మేస్తుంది

### పాంగ్ర, బోర్గం (పి) లో కలిపి రూ.2 కోటి రూపాయలతో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20(నినాదం) :**

భారతదేశాన్ని బిజెపి పార్టీ వాళ్లు అమ్మేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని మాధవ నగర్,పాంగ్ర, బోర్గం (పి) డివిజన్లో మొత్తం రూ. 2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా. రేకుల పల్లి భూపతి రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. పాంగ్ర 4 డివిజన్‌లో అంతర్గత తోడ్లు,సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధుల తో, బోర్గం (పి) రూ.1 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ4,5 డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని మాధవ నగర్,పాంగ్ర,బోర్గం( పి) ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కి రూ 10కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మహిళ ల అభ్యుదయమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అద్దె బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత రేషన్ కార్డు–సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయని వివరించారు. 4,5 డివిజన్ ల ప్రాంత అభివృద్దే తన లక్ష్యమని తెలిపారు. ఐదో డివిజన్లో ఉన్న గూడెం ప్రజలకు సౌకర్యం కొరకు త్వరలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. గూడెం ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. త్వరలో జరిగే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని, గుజరాత్ మోడీ దేశాన్ని అమ్ముకుంటున్నాడని విమర్శించారు. ఎయిర్ పోర్టులు, రైల్వే స్టేషన్లు, రోడ్లు,టోల్ గేట్లును ఆదాని, అంబానికి బీజేపి వాళ్లు అమ్ముకుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయని టిఆర్ఎస్ బిజెపి ఒకటై పోటీ చేస్తున్నాయి అని అన్నారు. బిఆర్ఎస్ బిజెపిని నమ్మి ఓట్లు వేస్తే నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధి చెందదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమరెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి 4వ డివిజన్ అధ్యక్షులు తరుణ్, 5వ డివిజన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, మాజీ ఎన్ డి సి సి బ్యాంక్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, హనుమండ్లు, మునిపల్లి చిన్న సాయిరెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే.. కుటుంబం సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 20 (నినాదం)**





నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ వైరు తాకడంతో విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం. ఇంద్రకల్ గ్రామానికి చెందిన మల్లేష్ లక్ష్మమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు 9వ తరగతి చదువుతున్న పెద్ద కుమారుడు లోకేష్ (14) రోజువారి మాదిరిగానే పాఠశాలకు చేరుకొని ఆటల పోటీలు ఉన్నాయని బయట ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం వద్ద ఉన్న విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలుపగా విద్యార్థిని హుటాహుటిన నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. జిల్లా ఆస్పత్రికి చేరుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు అప్పటివరకు గ్రామంలో అందరితో కలిసి తిరుగుతూ పాఠశాలకు వెళ్లి విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల పూర్తి నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం సంభవించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పరామర్శ.**

తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామం లోని పాఠశాల ఆవరణలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి విద్యార్థి మృతి చెందిన సంఘటన తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి చేరుకొని విద్యార్థి మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ కుమారునికి అకాల మరణం సంభవించడం చాలా బాధాకరమని ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ప్రార్థించారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు





## ఫార్మర్ రిజిస్ట్రీ రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలి


### మధిర ఏ డి ఏ విజయ్ చంద్ర

**మధిర, ఫిబ్రవరి 20(నినాదం):**

మంగళవారం మధిర మండలంలోని దెందుకూరు మరియు చిలుకూరు గ్రామంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను మధిర ఏ డి ఏ విజయచంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ ఖచ్చితంగా చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెల ఐడి జనరేట్ అవుతుంది ఈ ఐడి తోనే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినా పిఎం కిసాన్, పీకేవీ వై, ఆర్ కె వి వై, ఎన్ ఎఫ్ ఎస్ ఎం, ఎన్ ఎఫ్ ఎన్ ఎం పథకాలు అమలు అవుతాయి. ఇప్పుడు చేసుకోకపోతే వారికి వచ్చే విడత పిఎం కిసాన్ నగదు ఆపివేయబడుతుందని చెప్పారు. అందువల్ల రైతులందరూ తప్పనిసరిగా ఈ ఫార్మా రిజిస్ట్రీని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీని ఎక్కడి నుంచైనా చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు సొంత ఊర్లో కాకుండా బయట ఉన్నవారు దగ్గర్లో ఉన్న మీసేవ దగ్గరికి వెళ్లి ఆధార్ కార్డు చూపించి ఈ ఫార్ములా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని చెప్పారు. ఊర్లో ఉన్న రైతులందరూ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరకు వెళ్లి దీనిని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మా, ప్రవళిక మరియు రైతులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రజలకు ప్రభుత్వం భారీ గుడ్‌న్యూస్

## ఒకేసారి రెండు పథకాలు ప్రారంభం



**అమరావతి, (నినాదం):** ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు భారీ శుభవార్తలు అందించారు. ఒకేసారి డబుల్ బొనాంజా అందించారు. రాష్ట్రంలోని సామాన్య ప్రజలందరికీ ప్రయోజనం అందించే తీపికబురు అందించారు. ఒకటి ఇళ్ల నిర్మాణం కాగా.. మరొకటి అన్న క్యాంటీన్లు. ఉగాది గిఫ్ట్‌గా మార్చి నాటికి వీటిని ప్రజలకు ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. కొత్త అన్న క్యాంటీన్లను సంక్రాంతి సందర్భంగా ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ.. నిర్మాణంలో జాప్యం జరగడం వల్ల నిలిపివేశారు. వీటిని ఎప్పుడు ప్రారంభిస్తామనేది చంద్రబాబు స్పష్టతిచ్చారు. అలాగే పేదలకు కొత్త ఇళ్లను మంజూరు చేస్తుండగా.. తాజాగా వీటికి ఎప్పుడు గృహప్రవేశాలు చేస్తామనేది కూడా వెల్లడించారు.

**ఉగాది రోజున కొత్త అన్న క్యాంటీన్లు**

ఉగాది రోజు మార్చి 19న రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 700 అన్న క్యాంటీన్లను కొత్తగా ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. వీటి ద్వారా గ్రామాణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, కూలీలు, పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం లభిస్తుందని అన్నారు. ఇప్పటివరకు సిటీలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఏర్పాటు చేయగా.. ఉగాది నుంచి మండల కేంద్రాల్లో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు అవుతాయన్నారు. మండల కేంద్రాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేల నుంచి వినతులు వచ్చాయి. దీంతో ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ సంక్రాంతికే కొత్త అన్న క్యాంటీన్లను ప్రారంభించాల్సి ఉంది. కానీ కొన్ని అడ్డంకులు రావడంతో వాయిదా వేశారు. ఉగాదికి ఏకంగా 700 అన్న క్యాంటీన్లు కొత్తగా రానుండటంతో ఇది ఏపీ ప్రజలకు తీపికబురుగా చెప్పవచ్చు. కేవలం రూ.5కే టిఫిన్, లంచ్, డిన్నర్ చేయవచ్చు.

**కొత్త ఇళ్లు ప్రారంభం**

ఉగాది రోజున 5 లక్షల గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటివరకు 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. 5 ఏళ్లలో 15 లక్షల ఇళ్లు నిర్మించాలనే లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రసంగం చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు తెచ్చామని, ఉగాది సందర్భంగా 700 కొత్త అన్న క్యాంటీన్లను నెలకొల్పుతామన్నారు. పీఎం అవాస్ యోజన పథకంతో భాగస్వామ్యమై రాష్ట్రంలోని పేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. అందరికీ ఇల్లు అనే కాన్సెప్ట్?తో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. పేదలకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, సూపర్ సిక్స్ పథకాలను హామీ ప్రకారం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# 23న మాఘ శుద్ధ పంచమి

## ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక ఏర్పాట్లు

## సరస్వతీ రూపంలో దర్శనమివ్వనున్న అమ్మవారు

**విజయవాడ, జనవరి20(నినాదం):** మాఘమాసం సందర్భంగా ఈ నెల 23న మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు భక్తులకు శ్రీ దుర్గమ్మవారు సరస్వతీ దేవి రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. దీంతో ప్రధాన ఆలయంలో అమ్మవారి మూల స్వరూపానికి ప్రత్యేక అలంకరణతో పాటు, మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇక.. ఆరో అంతస్తులో దాదాపు 500 మంది విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే.. యాగశాలలో శ్రీ సరస్వతీ హోమం సహా పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ పంచమి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సరస్వతీ దేవి రూపంలో అమ్మవారిని విద్యార్థులు ఉచిత దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం విద్యార్థులకు పెన్ను, శక్తి కంకణం, అమ్మవారి ఫొటోతో పాటు 40 గ్రాముల లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తామని దేవస్థానం ఉన్నతాధికారులు వెల్లడించారు. శుక్రవారం వచ్చే ఈ వసంత పంచమి రోజున.. స్కూల్ యూనిఫామ్ ధరించి, గుర్తింపు కార్డుతో వచ్చే విద్యార్థులకే ఉచిత దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు వివరించారు. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా KAKINADA - KALPANA CENTRE బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 22.04.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated Ground Floor, D.No:29-1-5,
Revenue ward-18, Block No.29,
Cinema Road, Opposite Durga Temple,
Kakinada, Kakinada District
Andhra Pradesh State, Pin – 533001.
Phone No - 08842343113,
09188902923, 8328630719.
Email id : mgkak5096@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

## హీరో నవీన్ పోలిశెట్టి తదితరుల రాక



**తిరుమల, జనవరి20(నినాదం):** కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం వీఐపీ ప్రారంభ దర్శనంలో స్వామివారిని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు దర్శించుకున్నారు. టాలీవుడ్ హీరోహీరోయిన్లు నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి, హీరో శివబాలాజీలతోపాటు దర్శకుడు మారి, రచయిత చిన్మయ్ దర్శించుకున్నారు. ఆటో రాంప్రసాద్, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, రాంభూపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆలయం వెలుపల నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి మాట్లాడారు. అనగనగా ఒక రాజు చిత్రం ఘన విజయం సాధించిందన్నారు. తిరుమల వెంకన్న తన ఇష్టదైవమని తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతోనే ఈ చిత్రం ఇంతటి ఘన విజయాన్ని అందుకుందని అన్నారు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. సోమవారంతోనే ఈ చిత్రం రూ.100 కోట్ల మార్క్ దాటిందని హీరో నవీన్ పోలిశెట్టి తెలిపారు. తన ప్రతి చిత్రం విజయం సాధిస్తే తిరుమలకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని చెప్పారు. ప్రస్తుతం తాను రెండు చిత్రాల్లో నటిస్తున్నానని పేర్కొన్నారు. ఇక హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగచైతన్యతో పాటు పలు చిత్రాల్లో తాను నటిస్తున్నానన్నారు. నాగ చైతన్యతో నటిస్తున్న చిత్రం ఈ ఏడాది విడుదల అవుతుందని హీరోయిన్ మీనాక్షి చౌదరి వెల్లడించారు.

## కాకినాడ జిల్లాలో బస్సు ప్రమాదం..

**కాకినాడ, జనవరి20(నినాదం):** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు ప్రమాదం జరిగింది. శ్రీకాకుళం నుంచి భీమవరం బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కాకినాడ జిల్లా చేబ్రోలు గ్రామం సత్తెమ్మ తల్లి ఆలయం వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 9మంది గాయపడ్డారు. వీరిని స్థానికులు హుటాహుటిన పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఎవరికీ పెద్దగా గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. 35 మంది ప్రయాణికులతో బస్సు శ్రీకాకుళం నుంచి భీమవరం బయలుదేరింది. మార్గం మధ్యలో బస్సు బోల్తాపడటంతో అంతా ఆందోళన గురయ్యారు. పండగ సెలవులు పూర్తి కావడంతో ఎవరి ఇళ్లకు వారు బయలుదేరే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా పలువురు ఆరోపిస్తున్నారు.

# తిరుగుపయనం కష్టాలు..

## విజయవాడ బస్సులో తొక్కిసలాట



**అమరావతి, జనవరి20(నినాదం):** పండుగ సెలవులు ముగిశాయి. విద్యాసంస్థలు, ఆఫీసులు తిరిగి తెరచుకోవడంతో.. ఊళ్లకు వెళ్లినవారంతా మళ్లీ పట్నం బాటపట్టారు. ఈ క్రమంలో బస్సులు, రైళ్లలో ప్రయాణికుల రద్దీ భారీగా కనిపిస్తోంది. టోల్ గేట్ల వద్ద కూడా కిలోమీటర్ల మేర వాహనాల క్యూలు దర్శనమిస్తున్నాయి. రైళ్లలో జనరల్ బోగీలతో పాటు.. స్లీపర్ కంపార్టుమెంట్లు కూడా కిక్కిరిసి కనిపిస్తున్నాయి. తిరుగుపయనంలో టికెట్లు దొరక్క.. స్పెషల్ బస్సులూ ఖాళీ లేక, ఊపిరి తీసుకునేందుకు కూడా గ్యాప్ లేనంతమంది ప్రయాణికులు ఆర్డినరీ బస్సుల్లో ఇరుక్కుని ప్రయాణిస్తున్నారు. సీట్ల కోసం గొడవలు పడుతున్నారు. ఈ క్రమంలో పల్నాడు జిల్లా వినుకొండలో బస్సు ఎక్కే క్రమంలో తొక్కిసలాట జరిగింది. పండుగ సెలవులు ముగియడంతో వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజ్ వద్ద ఈ ఘటన జరిగింది. తిరుగు ప్రయాణాలతో బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. విజయవాడకు వెళ్లే బస్సు ఎక్కే క్రమంలో ప్రయాణికుల మధ్య తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి.

**ఆర్టీసీ కాంప్లెక్సులో పడిగాపులు**

మరోవైపు బస్సులు లేక రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్సులో ప్రయాణికులు పడిగాపులు పడుతున్నారు. విజయవాడ, విశాఖపట్నం వైపు వెళ్లే బస్సులు లేకపోవడంతో పిల్లలతో సహా గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అదనపు బస్సు సర్వీసులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని, ఆర్టీసీ అధికారులు వెంటనే ఎక్స్‌ట్రా బస్సులను కేటాయించాలని కోరుతున్నారు.

# బీఆర్ఎస్, వైసీపీలది ఒకే అజెండా

## ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



**అమరావతి, జనవరి20(నినాదం):** బీఆర్ఎస్, వైసీపీ పార్టీలు రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీల అజెండా కూడా ఒకటేనని తెలుగుదేశం పార్టీ ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, వైసీపీ నేతలు కుమ్మక్కై సీఎం చంద్రబాబు నాయుడుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా గోదావరి జలాల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బురద రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ కోర్టుకు హాజరైనప్పుడు బీఆరచవతీతీచస్ నాయకులు ఫ్లెక్సీలతో స్వాగతం పలకడం, అలాగే కేటీఆర్ ఖమ్మం వచ్చినప్పుడు వైసీపీ నేతలు ఏపీలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వారి మధ్య ఉన్న రహస్య స్నేహానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. మీ స్నేహం ఎవరికీ అభ్యంతరం కాదని, కానీ రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మోసం చేయడం సరైంది కాదని హితవు పలికారు. జగన్ మోహన్ రెడ్డి బెంగళూరులో కూర్చొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఆ కుట్రలో భాగస్వాములవుతున్నారని అప్పల నాయుడు ఆరోపించారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాయలసీమ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు. కనీసం ఒక్క పరిశ్రమను కూడా ఆ ప్రాంతానికి తీసుకురాలేకపోయారని విమర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసి కేవలం రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యత ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవ పట్టించడం మానేసి, నిర్మాణాత్మకమైన రాజకీయాలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం

## ఎంపి మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు

## 23న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం



**అమరావతి, జనవరి20(నినాదం):** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కామ్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని ఈడీ అనుమానిస్తోంది. అలాగే ఈ వ్యవహారంలో హవాలా, మనీ ల్యాండరింగ్ రూపంలో భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంపీకి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి అరెస్టయ్యారు. అనంతరం ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. మరోవైపు వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సైతం రెండ్రోజుల క్రితం ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 22వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. వైసీపీ పభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌పై జరిగిన విచారణలో ఇప్పటికే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ లో కీలక పాత్ర పోషించిన రాజ్ కసిరెడ్డి ఆస్తులను సైతం ప్రభుత్వానికి అటాచ్ చేశారు. అలాగే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ స్కామ్‌లో తవ్వే కొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా.. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో కీలక పాత్ర పోషించారనే ప్రచారం సాగుతోంది. దాంతో విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఆ ముందు రోజే విచారణకు హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై మహిళల ఆగ్రహం

## వరుస వివాదాల్లో చిక్కుకుంటున్న అనంతపురం ఎమ్మెల్యే

**అనంతపురం, జనవరి20(నినాదం):** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌పై మహిళా లోకం మండిపడింది. ఇటీవల అతను ఓ మహిళను ఉద్దేశిస్తూ ఫోన్లో చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు నిరసన చేపట్టారు. అనంతపురంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం తమ అసహనాన్ని వ్యక్తపరించారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అతని చిత్రపటానికి నిప్పంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ హయాంలో మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను, చట్టాలను తెచ్చారన్నారు. ఆస్తి హక్కును కూడా కల్పించడం జరిగిందన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేసి టీడీపీ పాలనలో నేడు మహిళలకు భద్రత కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతపురం నగరంలోని సాయినగర్ లో ఆస్రా పేరుతో ఓ మహిళ ఆప్టికల్ షాప్ నిర్వహిస్తోందన్నారు. నిర్వాహకురాలికి, ఎమ్మెల్యే బావమరిదికి సంబంధించి భూవివాదం జరుగుతోందన్నారు. మహిళకు సంబంధించిన భూమిని కబ్జా చేసే యత్నం జరిగిందని ఆరోపించారు. ఈ వివాదంలో ఎమ్మెల్యే తలదూర్చారన్నారు. అంతేకాకుండా ఫోన్ కాల్ మాట్లాడుతూ అనరాని మాటలను అన్నారని చెప్పారు. సభ్య సమాజం తలదించుకునేలా మహిళలపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాల్ ఆడియో విన్న ప్రతిఒక్కరూ బాధ్యతగల ప్రజాప్రతినిధి మాట్లాడాల్సిన మాటలేనా అని అంటున్నారన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్యేపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై తగిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు

## వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో సీఎం చంద్రబాబు



**అమరావతి, జనవరి20(నినాదం):** దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్ ను నిర్వహించింది. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీతో కలిసి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సెషన్ లో పాల్గొన్నారు. ఈ సమావేశానికి మాస్టర్ కార్డ్ సీఏఓ, కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ సహా విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత్ కేంద్రంగా అభివృద్ధి–ఏపీ సానుకూలతలు అనే అంశం సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్ ఫ్రాలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను హాజరైన వారికి వివరించారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు అవకాశం ఉందని తెలియజేశారు. ఏపీలో ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ప్రాధాన్యం ఇస్తోందని ప్రకటించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదకతకు, టెక్నాలజీ రంగం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. గతేడాది విశాఖపట్నం కేంద్రంగా సీఐఐ భాగస్వామ్య సదస్సు జరిగిందని.. అందులో ప్రపంచస్థాయి సంస్థలతో పెట్టుబడుల ఒప్పందం చేసుకున్నామని వెల్లడించారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులను ఆకర్షించామని సీఎం అన్నారు. ప్రపంచ స్థాయిలో ఏపీకి గుర్తింపు ఉందని.. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల్లో తెలుగువారు కీలక స్థానాల్లో ఉన్నారని తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టి వ్యాపారాన్ని విస్తరించడమే కాకుండా తమ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు, అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.

# టీడీపీ అంటే తెలుగుదేశం డర్టీ పాలన

## వరుదు కళ్యాణి



**విశాఖపట్నం, జనవరి20(నినాదం):** టీడీపీ అంటే తెలుగుదేశం డర్టీ పాలన అని రుజువైంది అంటూ మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. మహిళలు సిగ్గుతో తలదించుకునే విధంగా సంక్రాంతికి సంబరాలు జరిగాయని ఆరోపించారు. అసాంఘిక కార్యకలాపాలకు పోలీసులను కాపలాగా పెట్టారని కూటమి సర్కార్‌పై నిప్పులు చెరిగారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'డ్వాక్రా మహిళలకు చంద్రబాబు టోకరా వేశారు. డ్వాక్రా సంఘాలను చంద్రబాబు నిర్వీర్యం చేశారు. 16,600 కోట్ల రుణాలను బ్యాంకులు తగ్గించేశాయి. మహిళలకు సున్నా వడ్డీకి రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. మహిళలకు 10 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు ఇవ్వాలి. సున్నా వడ్డీ కింద ఇవ్వాల్సిన 7000 కోట్లు బకాయిలు వెంటనే విడుదల చేయాలి. డ్వాక్రా మహిళలను ఏ విధంగా చంద్రబాబు మోసం చేశారో నాబార్డ్ నివేదికలు తెలియజేస్తున్నాయి. డ్వాక్రా మహిళలకు నాలుగు విడతల్లో వైఎస్ జగన్ రుణమాఫీ చేశారు. జగన్ హయాంలో సున్నా వడ్డీ రుణాలు మంజూరు అయ్యేవి. మహిళలు సిగ్గుతో తలదించుకునే విధంగా సంక్రాంతికి సంబరాలు జరిగాయి. కూటమి పాలనలో అశ్లీల నృత్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీని మార్చారు. కూటమి నేతలు సంక్రాంతి.. సంస్కృతి సాంప్రదాయాలను మంటగలిపారు. మహిళా హోం మంత్రి ఉన్న రాష్ట్రంలో విచ్చలవిడిగా అశ్లీల నృత్యాలు, అర్ధనగ్న ప్రదర్శనలు జరిగాయి. రికార్డింగ్ డ్యాన్సులు, అర్ధనగ్న ప్రదర్శనలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు?. బట్టలు విప్పి రికార్డింగ్ డ్యాన్సులు చేయాలన్న వారిని ఎందుకు నడి రోడ్డుపై నడిపించలేదు?. క్యాసినోలు, పేకాటలు ఆడిన వారిపై ఎందుకు కేసులు పెట్టలేదు. నడిరోడ్డుపై ఎందుకు నడిపించలేదు?. అసాంఘిక కార్యకలాపాలకు పోలీసులను కాపలాగా 'పెట్టారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అద్భుత సన్నివేశం.. శివలింగాన్ని చుట్టుకున్న నాగుపాము



**నెల్లూరు, జనవరి20(నినాదం):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మనుబోలు మండలంలో సోమవారం ఓ అద్భుత సంఘటన చోటు చేసుకుంది. చెర్లోపల్లి రైల్వే గేటు సమీపంలో ఉన్న విశ్వనాథుని ఆలయంలో శివలింగాన్ని చుట్టుకుని నాగుపాము దర్శనమివ్వడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ వెనుక భాగంలో ఉన్న పుట్టలో నుంచి బయటకు వచ్చిన ఒక నాగుపాము నేరుగా గర్భగుడిలోకి ప్రవేశించి శివలింగాన్ని చుట్టుకుని పడగ విప్పి నిలబడింది. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ నామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.

**శివలింగంపై పడగ విప్పి...**

నాగుపాము శివలింగంపై పడగ విప్పి నిలబడిన ఘటనను భక్తులు శుభసూచకంగా భావించారు. విషయం తెలుసుకోని భక్తులు ఆలయానికి తరలివచ్చి నాగుపాముకు నమస్కరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్?గా మారింది. ఈ వింత దృశ్యాన్ని చూసిన భక్తులు ఇది స్వామివారి మహిమేనని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.

# రాజధాని రైతులకు ఈ-లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు



**అమరావతి, జనవరి20(నినాదం):** రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా భూములిచ్చిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు అందించింది. ఈ నెల 23న ఈ-లాటరీ విధానం ద్వారా రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. గతంలో భూసమీకరణ కింద భూములిచ్చి, ప్లాట్ల కేటాయింపు పెండింగ్?లో ఉన్న వారందరికీ ఈ ప్రక్రియ ద్వారా న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్లాట్లు పొందిన వెంటనే రైతులకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఇందుకోసం అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు. ప్రస్తుతం అమరావతి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పరిధి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 8వేల చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉందని మంత్రి నారాయణ వివరించారు. రాజధాని నిర్మాణ అవసరాలు మరియు భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, జూలై 2025లో సీఆర్డీఏ అథారిటీ మరో కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని 7 గ్రామాల్లో అదనంగా 20,494 ఎకరాలను భూసమీకరణ ద్వారా సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ అదనపు భూమిని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టుల కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# కొత్త ఏడాదిలో స్క్రబ్ టైఫస్ కేసుల ఆందోళన



**అమరావతి, జనవరి20(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధి తీవ్రత పెరుగుతుండటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. కొత్త ఏడాది (2026) ప్రారంభం నుంచి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 144 మందికి ఈ వ్యాధి సోకినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ముఖ్యంగా పచ్చిక బయళ్ళు, పొలాలు, పొదల్లో ఉండే 'చిగ్గర్ మైట్స్' అనే సూక్ష్మ కీటకాలు కుట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతోంది. ఈ ఏడాది నమోదైన 144 కేసుల్లో ఇప్పటికే నలుగురు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మరణించిన వారిలో అనకాపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు ఉండగా, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. వైద్యారోగ్య శాఖ గణాంకాల ప్రకారం గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఈ జ్వరాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తమై ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రధానంగా 'ఒరియెంటియా సూసుగముషి' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఈ కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ ఏర్పడటం ఈ వ్యాధి ప్రధాన లక్షణం. దీనితో పాటు తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే ఇది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, మెదడుపై ప్రభావం చూపి ప్రాణాంతకంగా మారుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పొలాల్లో పనిచేసే వారు, గడ్డి ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లే వారు తప్పనిసరిగా ఒళ్లంతా కప్పేలా దుస్తులు ధరించాలని చెబుతున్నారు. అదే విధంగా కాళ్ళకు బూట్లు వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఎలిసా పరీక్షలు చేయించుకోవాలని కోరుతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చని ఆరోగ్య శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే

మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి. మన శరీరంలో కాలేయం రోజంతా విశ్రాంతి లేకుండా పని చేస్తూనే ఉంటుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, శక్తిని ఉత్పత్తి చేయడం, పోషకాలను నిల్వ చేయడం ఇలా అనేక రకాలుగా విధులను నిర్వర్తిస్తుంది. ముఖ్యంగా రక్తాన్ని శుద్ధి చేయడంలో కాలేయం ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే ప్రస్తుత కాలంలో మన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా కాలేయంపై ఒత్తిడి అధికంగా పడుతుంది. కొవ్వు, రసాయనాలు, ధూళి పేరుకుపోయి కాలేయ పనితీరును బలహీనపరుస్తున్నాయి. కాలేయ పనితీరు జీర్ణవ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది. కాలేయ పనితీరు మందగించడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక మనం కాలేయ పనితీరు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి.

**సిట్రస్ పండ్లు..**

మన ఆహారంలో కొన్ని రకాల పండ్లను చేర్చుకోవడం వల్ల కాలేయ పనితీరు పెరగడంతో పాటు కాలేయంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ కూడా సాఫీగా సాగుతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల కాలేయం శుభ్రపడుతుంది. కాలేయ ఆరోగ్యాన్ని, పనితీరును పెంచే పండ్ల గురించి తెలుసుకుందాం. నారింజ, బత్తాయి, ద్రాక్ష వంటి పండ్లను తీసుకోవడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. వీటిలో విటమిన్ సి తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి శరీరంలో గ్లూటాతియోన్ అనే సమ్మేళనం ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది ఒక యాంటీఆక్సిడెంట్. ఇది శరీరం నుండి వ్యర్థాలను తొలగించే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల హానికరమైన ఫ్రీరాడికల్స్ నుండి కాలేయ కణాలు రక్షించబడతాయి. కాలేయం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో ఆపిల్ పండ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఆపిల్స్ లో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలోని టాక్సిన్స్ ను చెడు కొలెస్ట్రాల్ బయటకు పంపించడంలో సహాయపడుతుంది. దీంతో కాలేయంపై పనిభారం తగ్గడంతో పాటు ఇతర విధులు నిర్వహించడానికి వీలును కల్పిస్తాయి.

**బొప్పాయి, కివి..**

బొప్పాయి పండు మన ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు కాలేయ పనితీరును కూడా ప్రోత్సహిస్తుంది. ఇందులో పపైన్, కైమోపాపైన్ అనే జీర్ణ ఎంజైమ్ లు ఉంటాయి. బొప్పాయిని తీసుకోవడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం సమస్య తగ్గుతుంది. దీంతో కాలేయంపై విష పదార్థాల భారం తగ్గుతుంది. బొప్పాయిని తీసుకోవడం వల్ల కాలేయ



కణాల వాపు వంటి సమస్య కూడా తగ్గుతుంది. చిన్నగా ఉన్నప్పటికి కివి పండు పోషకాల నిధి అని చెప్పవచ్చు. విటమిన్ సి, ఇలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా దీనిలో పుష్కలంగా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి కాలేయ కణాలను ప్రభావితం చేస్తుంది. ఇది ఫ్యాటీ లివర్ వంటి అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కివి పండ్లను తీసుకోవడం వల్ల దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి నుండి కాలేయాన్ని రక్షించడంలో సహాయపడతాయి. కివి పండ్లను తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గడంతో పాటు కాలేయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల కాలేయం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంతో పాటు కాలేయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కనుక మన రోజు వారి ఆహారంలో భాగంగా పండ్లను తీసుకోవడం కూడా చాలా ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు.

# పెసర మొలకల కట్లెట్

**కావలసిన పదార్థాలు**

మొలకెత్తిన పెసలు: కప్పు
బీట్రూట్ : ఒకటి
ఆలుగడ్డలు:రెండు చిన్నవి ధనియాల పొడి,
జీలకర్ర పొడి, గరం మసాల పొడి
: పావుస్పూన్ చొప్పున
బొంబాయి రవ్వ: రెండు టేబుల్ స్పూన్లు
కొత్తిమీర: నాలుగు రెబ్బలు
నూనె: రెండు టేబుల్
కారం: ఒక స్పూన్
ఉప్పు : తగినంత

**తయారు చేసే విధానం**

బీట్రూట్, ఆలుగడ్డ కడిగి కాస్త పెద్ద ముక్కలుగా తరిగి కుక్కర్లో ఉడికించుకోవాలి. మొలకెత్తిన పెసలను కూడా ఉడికించి పెట్టుకోవాలి. వీటన్నింటినీ ముద్దగా చేసి అందులో జీలకర్ర పొడి, ధనియాల పొడి గరం మసాలా, కారం, ఉప్పు వేసి కలుపుకోవాలి. కొత్తిమీరను కడిగి సన్నగా తరిగి ఈ మిశ్రమంలో కలపాలి. ఈ ముద్దను చిన్న చిన్న ఉండలుగా చేసుకుని కట్లెట్ల రూపంలో ఒత్తుకోవాలి. ఇప్పుడు ఒక ప్లేట్‌లోకి బొంబాయి రవ్వని తీసుకొని పరిచినట్టుగా చేయాలి. తయారుచేసి పెట్టుకున్న కట్లెట్ల ముద్దను ఇందులో అటు ఇటు పొర్లించాలి. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టుకొని కొద్దిగా నూనె వేసి ఈ కట్లెట్లను రెండు వైపులా బాగా కాల్చుకుంటే సరి! నచ్చిన చట్నీ లేదా సాస్‌తో కలిపి ఆరోగ్యకరంగా ఇంట్లోనే కట్లెట్ లాగించేయొచ్చు.



# బీట్‌రూట్‌ను ఉడికించి తినాలా... పచ్చిగా తినాలా

**ఎలా తింటే మంచిది..?**

*మన శరీరానికి సూపర్ ఫుడ్ గా పరిగణించబడే వాటిల్లో బీట్‌రూట్ కూడా ఒకటి. బీట్‌రూట్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో నైట్రేట్లు, బీటాలైన్లు, ఫోలేట్, విటమిన్ సి వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు జీర్ణక్రియ, గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. దీనిని అనేక రూపాల్లో మనం ఆహారంగా తీసుకుంటాం. దీనిని నేరుగా సలాడ్ రూపంలో తీసుకోవడంతో పాటు జ్యూస్ గా చేసి తీసుకుంటూ ఉంటాం. బీట్‌రూట్ షాట్స్ కూడా 2025 లో అత్యంత ప్రజాదరణ పొందిన ట్రెండ్ లలో ఒకటి అని చెప్పవచ్చు. అలాగే బీట్‌రూట్ ను ఉడికించి తీసుకుంటూ ఉంటారు. అయితే బీట్‌రూట్ ను పచ్చిగా తీసుకోవడం మంచిదా.. ఉడికించి తీసుకోవడం మంచిదా.. అనే దానిపై అనేక వాదనలు వినిపిస్తూ ఉంటాయి.*



**పోషకాలు అధికం..**

బీట్‌రూట్ ను నేరుగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు వచ్చే అవకాశం ఉంది అనే వాదన కూడా వినిపిస్తూ ఉంటుంది. అయితే బీట్‌రూట్ ను తీసుకోవడానికి సరైన మార్గం ఏమిటి.. శాస్త్రీయ అధ్యయనాలు, పరిశోధనలు దీని గురించి ఏం చెబుతున్నాయో.. ఇప్పుడు తెలుసుకుందాం. 100 గ్రాముల ముడి బీట్‌రూట్ లో 43 క్యాలరీలు, 9.6గ్రా. పిండి పదార్థాలు, 2.8 గ్రా. ఫైబర్, 6.8 గ్రా. చక్కెరలు, 1.6గ్రా. ప్రోటీన్, పొటాషియం 325 మి.గ్రా., ఐరన్ 0.8 మి.గ్రా., బలమైన బీటాలైన్ లు ఉంటాయి. ఉడికించిన బీట్‌రూట్ లో 44 క్యాలరీలు, 10గ్రా. పిండి పదార్థాలు, 2 గ్రా. ఫైబర్, 7 గ్రా. చక్కెరలు ఉంటాయి. వీటిని ఉడికించడం వల్ల విటమిన్ సి తో పాటు బీటాలైన్లు కూడా తగ్గుతాయి. సాధారణంగా బీట్‌రూట్ ను పచ్చిగానే తీసుకుంటూ ఉంటారు. పచ్చిగా తీసుకోవడం వల్లనే పోషకాలు మన శరీరానికి ఎక్కువగా అందుతాయి.

**రక్తపోటు ఉంటే..**

దుంపలను పచ్చిగా తీసుకోవడం వల్ల వాటిలో ఉండే నైట్రేట్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్న వారిపై జరిపిన అధ్యయనాల ప్రకారం ప్రతిరోజూ 8 వారాల పాటు పచ్చిదుంపలను తీసుకోవడం వల్ల హెచ్‌ఎ1సి, రక్తపోటు వంటి సమస్యలు తగ్గాయని పరిశోధనలు తెలుపుతున్నాయి.

పచ్చి దుంపలను తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు మేలు కలిగేలా చేస్తుంది. అలాగే కడుపు నిండిన భావన కలుగుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారు బీట్‌రూట్ ను నేరుగా తీసుకోవడం అంత మంచిది కాదు. ఉడికించిన బీట్‌రూట్ లో ఫైబర్ మృదువుగా తయారవ ుతుంది. దీంతో ఇది సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ సరిగ్గా లేని వారు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు ఉన్నవారు ఉడికించిన బీట్‌రూట్ ను తీసుకోవడం మంచిది.

**కిడ్నీల్లో స్టోన్లు ఉన్నవారు..**

అలాగే ఉడికించిన బీట్‌రూట్ లో ఆక్సలైట్స్ తక్కువగా ఉంటాయి. కనుక మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు ఉడికించిన బీట్‌రూట్ ను తీసుకోవచ్చు. ఉడికించిన బీట్‌రూట్ ను తీసుకోవడం వల్ల దానిలో ఉండే పోషకాలు త్వరగా శరీరానికి అందుతాయి.

బీట్‌రూట్ ను ఉడికించి చేయడం వల్ల సూప్ లు, సలాడ్ లు మరింత రుచిగా మారుతాయి. పచ్చి బీట్‌రూట్, ఉడికించిన బీట్‌రూట్ రెండు కూడా మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. సలాడ్, స్మూతీ వంటి వాటిల్లో పచ్చి బీట్‌రూట్ ను తురిమి వేసుకోవాలి. రైతా, వేయించిన సలాడ్ వంటి వాటిలో ఉడికించిన బీట్‌రూట్ ను వేసుకోవాలి. బీట్‌రూట్ ను ఉడికించినప్పటికీ 20 లేదా 30 నిమిషాల పాటు చిన్న మంటపై ఉడికించాలి. ఇలా చేయడం వల్ల పోషకాలు పోకుండా ఉంటాయి.

# దానిమ్మ పండ్లను అసలు ఎవరు తినాలి..? ఎవరు తినకూడదు..?

మనం ఆహారంగా తీసుకునే పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా చాలా రుచిగా ఉంటాయి. దానిమ్మ పండ్లల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, ఖనిజ లవణాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. దానిమ్మ పండ్లను తినడం లేదా వాటి రసాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి బయటపడవచ్చు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ బారిన పడే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. బరువు తగ్గడంలో, ఆర్థరైటిస్ సమస్యను తగ్గించడంలో ఇలా అనేక రకాలుగా దానిమ్మ పండ్లు మనకు సహాయపడతాయి. దానిమ్మపండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తున్నప్పటికీ వీటిని తీసుకోవడం వల్ల కొందరిలో జీర్ణ సమస్యలు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంది.దానిమ్మ పండ్ల రసం

**లో బీపీ ఉన్నవారు..**

అలాగే ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడే వారు కూడా దానిమ్మపండ్లను తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. గర్భిణీ స్త్రీలు కూడా వారు వాడే మందులను బట్టి వీటిని తీసుకోవడం మంచిది. దానిమ్మపండ్లను ఎవరు తీసుకోకూడదు.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. దానిమ్మ పండ్లల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తనాళాలు సడలించబడి రక్తపోటు తగ్గుతుంది. అయితే లో బీపీతో బాధపడే వారు వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గుతుంది. ఇది కొన్ని సందర్భాల్లో మైకం, మూర్ఛ, అస్పష్టమైన దృష్టి వంటి వాటికి దారి తీస్తుంది. రోజుకు 300 ఎంఎల్ దానిమ్మ రసం తాగడం వల్ల రెండు నెలల్లో సిస్టోలిక్ రక్తపోటు దాదాపు 5ఎంఎం హెచ్‌జి, డయాస్టోలిక్ రక్తపోటు 3ఎంఎం హెచ్‌జి తగ్గిందని పరిశోధనలలో వెల్లడైంది.పండ్ల రసం

**లివర్ సమస్యలు ఉంటే..**

దానిమ్మ పండ్లు అధిక రక్తపోటు ఉన్న వారికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ తక్కువ రక్తపోటు ఉన్న వారు మాత్రం వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్త వహించాలి. దానిమ్మ పండ్లు ఏసీఈ ఇన్హిబిటర్లు, స్టాటిన్స్, బీటా బ్లాకర్స్, యాంటీకోగ్యులెంట్స్ వంటి మందులతో సంకర్షణ చెందుతాయి. ఈ పండ్లల్లో ఉండే సమ్మేళనాలు కాలేయం ఈ మందులను ప్రాసెస్ చేసే విధానాన్ని నెమ్మదిస్తాయి. దీంతో ఈ మందులు పనిచేయడానికి సమయం ఎక్కువగా పడుతుంది. అలాగే దానిమ్మ రసం సీవైపీ3ఏ4, సీవైపీ2సీ9 వంటి ముఖ్యమైన కాలేయ ఎంజైమ్ లను నిరోధించగలవు. ఈ ఎంజైమ్ లు ఔషధాలను జీవక్రియ చేయడంలో సహాయపడతాయి. దీంతో శరీరంలో ఔషధ స్థాయిలు పెరుగుతాయి. గుండె రోగులకు లేదా దీర్ఘకాలిక మందులు తీసుకునే వారికి ఇది ప్రమాదకరంగా మారుతుంది.

**శస్త్ర చికిత్సకు ముందు..**

ఇక శస్త్రచికిత్సకు ముందు కనీసం రెండు వారాల పాటు దానిమ్మ పండ్లను తీసుకోకూడదని వైద్యులు సలహా ఇస్తున్నారు. దానిమ్మ పండ్లు రక్తం గడ్డకట్టే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా అనస్థీషియా మందులతో కూడా ఇవి సంకర్షణ చెందుతాయి. వీటిని తీసుకోవడం వల్ల శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావం వంటి సమస్యల ప్రమాదం పెరుగుతుంది. దానిమ్మ పండ్లల్లో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేసినప్పటికీ సున్నితమైన జీర్ణాశయం ఉన్న వారిపై ఇవి ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ పండులో టానిన్లు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కొన్నిసార్లు ఉబ్బరం, విరేచనాల వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే వీటిని అతిగా తినడం వల్ల




కడుపు నొప్పి వచ్చే అవకాశం కూడా ఉంది.

**అలర్జీలు ఉండవు.. కానీ..**

దానిమ్మ పండ్ల అలర్జీని చాలా తక్కువ మందిలో మనం చూడవచ్చు. దురద, ముఖం లేదా గొంతు వాపు, దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను మనం చూడవచ్చు. ఈ పండును తిన్న తర్వాత అసౌకర్యం, మంట, చర్మంపై చికాకు వంటి లక్షణాలను గమనించిన వెంటనే వాటిని తినడం మానేసి వైద్యున్ని సంప్రదించడం మంచిది.
దానిమ్మ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. కానీ దానిమ్మపండ్లు అందరికీ సరిపడవు. తక్కువ రక్తపోటు ఉన్నవారు, శస్త్ర చికిత్సలు చేయించుకునే వారు, సున్నిత మైన జీర్ణక్రియ ఉన్నవారు వీటిని వైద్యున్ని సంప్రదించి తీసుకోవాలి. ఎటువంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులైనా సరే వీటిని మితంగా తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

# మార్కెట్

## డెలివరీ ఉద్యోగాలను గిగ్‌వర్క్‌గా చూడొద్దు: స్విగ్గీ ఎగ్జిక్యూటివ్



ఫుడ్ డెలివరీ రంగంలో గిగ్ వర్క్ మోడల్ పదం తరచూ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో డెలివరీ జాబ్స్ గురించి ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ సీఈఓ రోహిత్ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాటిని గిగ్ వర్క్‌గా చూడొద్దన్నారు. జాబ్ మార్కెట్‌కు డెలివరీ పార్ట్‌నర్లు మూడో పిల్లర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక సదస్సు వార్షిక సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు స్పందించారు. "గిగ్.. ఈ పదం ఫ్యాన్సీగా అనిపిస్తుంది కానీ దీనిని సౌకర్యవంతమైన ఉపాధి మార్గంగా చూడాలి. ఈ ఉద్యోగాలను నేను మూడో పిల్లర్‌గా భావిస్తాను. మొదటి పిల్లర్.. ఫార్మల్ ఎంప్లాయ్‌మెంట్. ఇదొక లాంగ్‌టర్మ్ జాబ్. రెండోది.. ఔత్సాహిక వ్యాపారం. అంటే చిన్నదో, పెద్దదో సొంతంగా పనిచేయడానికి ఎంచుకున్న మార్గం. ఇక ఈ డెలివరీ జాబ్స్ జీవనోపాధిలో అత్యంత కీలకమని నేను భావిస్తున్నాను. గత ఏడాది ఒకానొకదశలో 25 లక్షల మంది స్విగ్గీ వేదికగా ఉపాధి పొందారు. ఈ లెక్కలు కేవలం మా వేదిక గురించే. ఇంకా ఈ రంగంలో వృద్ధికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ నేను చేసే అభ్యర్థన ఒక్కటే. ఫార్మల్ ఎంప్లాయ్‌మెంట్‌కు ఇది భిన్నం. ఆ ఉపాధి మార్గంలో ఉన్న నిబంధనలే ఇక్కడికి తీసుకువస్తే.. డెలివరీ జాబ్స్‌కున్న భిన్నమైన లక్షణాన్ని అణచివేసినట్లే అవుతుంది. ఈ ఉపాధి లక్షణాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ఈ డెలివరీ జాబ్ ఇలాగే ఉంటుందని గిరిగీసుకోలేం. ఈ పనిని కొందరు దీర్ఘకాలం చేయాలనుకుంటారు. మరికొందరు నెలలు మాత్రమే ఈ ఉద్యోగంలో ఉంటారు. విద్యార్థులు తమ ఖర్చుల కోసం, ఇంకొందరు అదనపు ఆదాయం కోసం దీనిని ఎంచుకుంటారు. ఈ ఫ్లెక్సిబుల్ విభాగంలోకి వచ్చేవారు చాలామంది ఉన్నారు" అని కపూర్ వెల్లడించారు

## బంగారం, వెండి టీ20 బ్యాటింగ్

### లక్షన్నర దాటిన పసిడి!

బంగారం, వెండి ధరలు దూసుకెళుతున్నాయి. టీ20 మ్యాచ్‌లో బ్యాటర్ల అవతారం ఎత్తి తమ వీరోచిత ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాయి. పసికూనపై ఓపెనర్లుగా దిగిన బ్యాటర్ల మాదిరిగా పరుగుల కసిని తీర్చుకుంటున్నాయి. ఆకాశమే హద్దుగా సిక్సర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలోనే స్కోరుబోర్డుపై తొలిసారి వెండి రూ.3 లక్షల మార్కును నమోదు చేయగా.. తానేమీ తీసిపోను అన్నట్లుగా బంగారం రూ.1.50 లక్షల మార్కును చేరుకుంది. తక్కువ ధరలో ఉన్నప్పుడు కొనుగోళ్లు జరిపిన వారు దీన్ని చూసి కేరింతలు కొడుతుండగా.. తగ్గితే కొందామని భావిస్తున్న మధ్యతరగతి వ్యక్తి ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యాడు. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో మార్చి నెల డెలివరీ కిలో వెండి ధర మంగళవారం మరో రూ.9,674 పెరిగి రూ.3.19 లక్షలకు చేరువైంది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ఫిబ్రవరి డెలివరీ ఒక్క రోజులోనే రూ.2,560 పెరిగి రూ.1.48 లక్షలకు చేరింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నానికి 10 గ్రాముల బంగారం ధర తొలిసారి రూ.1.50 లక్షలు దాటింది. వెండి రూ.3.15 లక్షల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,714 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 94.37 డాలర్లుగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువ మళ్లీ 91 మార్కును దాటడంతో ఆ ప్రభావం కూడా దేశీయంగా



వీటి ధరల పెరుగుదలకు దోహదం చేస్తోంది.
సురక్షితమని భావించి.. మొన్నటికి మొన్న వెనెజువెలా అధ్యక్షుడిని అరెస్ట్ చేసి ఆ దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేసిన ట్రంప్.. మరోవైపు ఇరాన్‌పై కయ్యానికి కాలుదువ్వుతున్నారు. అంతలోనే అమెరికా భద్రతను సాకుగా చూపుతూ గ్రీన్‌లాండ్‌పై మనసుపడిన ట్రంప్.. ఆ దేశాన్ని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని దూకుడుగా అడుగులు వేస్తున్నారు. తద్వారా ప్రపంచాన్ని మరోసారి అనిశ్చితిలోకి నెట్టివేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సురక్షితమని భావిస్తూ బంగారం, వెండి పైకి పెట్టుబడులు రావడమే వీటి ధరలు గణనీయంగా పెరగడానికి కారణమని బులియన్ వర్తకులు చెబుతున్నారు. మరోవైపు కొత్త ఇంధన రంగాలు, విద్యుత్తు వాహనాల తయారీ రంగాల నుంచి వెండికి గిరాకీ అంతకంతకూ పెరుగుతుండడంతో వైట్ గోల్డ్‌కు ఎప్పుడూలేనంత డిమాండ్ ఏర్పడింది.

## ఫోన్‌పే ఐపీఓకు సెబీ గ్రీన్ సిగ్నల్

వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే పబ్లిక్ ఇష్యూకు మార్గం సుగమం అయ్యింది. ఈ ఐపీఓకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి ఆమోదం లభించింది. సెబీ సూచించిన మార్పులు చేర్పులకు అనుగుణంగా అప్‌డేటెడ్ డీహెచ్‌ఆర్‌పీని ఫోన్‌పే త్వరలో సమర్పించనుంది. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐపీఓ త్వరలోనే పట్టాలెక్కనుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఫోన్‌పే ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ప్రస్తుత వాటాదారులు తమ వాటాలను పబ్లిక్ ఇష్యూ ద్వారా విక్రయించునున్నారు. ఫ్రెష్ ఇష్యూ ఉండబోదని తెలుస్తోంది. అంటే కంపెనీకి పబ్లిక్ ఇష్యూ ద్వారా ఎలాంటి నిధులూ రావన్నమాట. ప్రస్తుతం డిజిటల్ పేమెంట్ మార్కెట్‌లో ఫోన్‌పేదే హవా. మొత్తం యూపీఐ లావాదేవీల్లో 45 శాతం ఈ యాప్ ద్వారానే జరుగుతున్నాయి. 2025 డిసెంబర్‌లో మొత్తం 9.8 బిలియన్ లావాదేవీలను ప్రాసెస్ చేసిందని ఎన్‌పీసీఐ డేటా చెబుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.7115 కోట్ల ఆదాయం పొందింది. ఐపీఓ సైజ్, ధరల శ్రేణి వంటి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఐపీఓ సుమారు రూ.12వేల కోట్లు ఉంటుందని అంచనా.

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు..
## రూ.9 లక్షల కోట్లు ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి. ఈ క్రమంలోనే సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మదుపర్ల సంపద దాదాపు ఒక్క రోజులోనే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షీణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,207.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,246.18) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.58 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1065.71 పాయింట్ల నష్టంతో 82,180.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో 25,232.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఎటెర్నల్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండిగో, ట్రెంట్ ప్రధానంగా నష్టపోయాయి.

**కారణాలు ఇవీ..**

ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.1 శాతం మేర పతనమైంది. విప్రో 3 శాతం, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ షేర్లు 7 శాతం మేర క్షీణించాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా ఆయా కంపెనీలు బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఐటీ కంపెనీల లాభాలపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ ఐటీ స్టాక్స్ భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తనకు సహకరించకుంటే టారిఫ్‌లు విధిస్తానని యూరోపియన్ యూనియన్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో మళ్లీ టారిఫ్ వార్ భయాలు మార్కెట్లలో మొదలయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. విదేశీ మదుపర్ల వరుస అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీసింది. ఎఫ్ఐఐలు సోమవారం కూడా రూ.3263 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు.

# గ్రామీణ క్రీడాకారుల అభివృద్ధి సీఎం కప్ లక్ష్యం

**మండల విద్యాధికారి మంతెన హేమలత**

**ఎంపీడీవో కార్యాలయంలో క్లస్టర్ సమావేశం..**



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** జమ్మికుంట మండలంలో జరిగే క్లస్టర్లో సీఎం కప్ కోసం ప్రతి గ్రామం నుండి పాల్గొనే క్రీడాకారులు చేసుకోవలసిన నియమ నిబంధనల గురించి జమ్మికుంట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం ఎంపీడీవో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మావతి ఆధ్వర్యంలో సీఎం కప్ కోసం జరిగే పోటీల నిర్వహణ గురించి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మావతి మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ మడిపల్లి మాచనపల్లి, కోరపల్లి, బిజిగిరి షరీఫ్ , తనుగుల, వావిలాల క్లస్టర్ లో ఉన్న గ్రామాలలో ఉన్న క్రీడాకారులు పోటీలలో పాల్గొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. అథ్లెటిక్స్ విభాగంలో 14 సంవత్సరాల వయసు నుండి 20 సంవత్సరాల వయసు ఉన్నవారు కాబట్టి సీనియర్ విభాగంలో పురుషులకు స్త్రీలకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కోకో వాలీబాల్ అండర్ 18 విభాగంలో పురుషులకు మహిళలకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో సెలెక్ట్ అయిన క్రీడాకారులను ఈనెల 28 నుండి 31 వరకు జరిగే మండల స్థాయి క్రీడా పోటీలకు అర్హులుగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు హుజరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయిలోని క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డీజీపీ చేపట్టిన 'అరైవ్ అలైవ్'సత్ఫలితాలు ఇస్తుంది

**తెలంగాణ డిజిపి, ఇంటిలిజెన్స్ డిజిపిలను కలిసిన వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్,జనవరి 20(నినాదం):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు హైదరాబాదు లో మంగళ వారం తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఇంటిలిజెన్స్ డిజిపి విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివదర్ రెడ్డి విజయ్ కుమార్ ను రాజేందర్ రావు శాలువాలతో సత్కరించారు. రాజేంద్ర రావుకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్రావు పలు అంశాలపై డిజిపి ఇంటిలిజెన్స్ డిజిపితో చర్చించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిజిపి శివధర్ రెడ్డి రోడ్డు ప్రమదాల నివారణ..మరణాల రేటును తగ్గించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని రాజేందర్ రావు తెలిపారు. రాష్ట్రంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు తీవ్రంగా జరుగుతున్న దృష్ట్యా డిజిపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని ప్రజలంతా స్వచ్ఛందంగా పోలీస్ శాఖ అధికారులకు సహకరిస్తున్నారని చెప్పారు. డ్రగ్స్ మహమ్మారితోపాటు అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ డీజీపీ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది అంకితభావంతో పని చేయడం వల్ల భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని రాజేందర్రావు డిజిపి ఇంటిలిజెన్స్ డీజీపీలకు వివరించారు. భూ కబ్జాలు దౌర్జన్యాలు దోపిడీలు నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అధికారులు ఉక్కు పాదం మోపడం వల్ల రాష్ట్రంలో సామాన్య ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని రాజేందర్ రావు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా అధికారుల బృందం



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు, లక్ష్మన్నపల్లి, బూజునూరు ప్రాథమిక పాఠశాలలను అకాడమిక్ ప్యానెల్ తనిఖీ బృంద సభ్యులు మంగళవారం పరిశీలించారు. వారు ఆయా పాఠశాలలో ఉండే అకాడమిక్ రిజిస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్, మిడ్లైన్ టెస్ట్, ఫార్మేటివ్ అసెస్మెంట్ ఫలితాలను పరిశీలించారు. తరగతి వారీగా విద్యార్థులు చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్చుకున్న స్థాయిని పరీక్షించారు. వర్క్బుక్స్ను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు. త్వరలో జరగనున్న ఖీూా పరీక్షలకు 3వ తరగతి విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ప్యానెల్ సభ్యులు వేదాంతం ప్రశాంత్ కుమార్, తాళ్ల తిరుపతి, గౌడిశాల మహేందర్ ప్రధానోపాధ్యాయులు ఏబూసి శ్రీనివాస్ సాంబయ్య, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమాదేవి, సి ఆర్ పి లో పరమేశ్వర్, శ్రీనివాస్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన చందా రాజు

**ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా విశిష్ట సేవలు**

**అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఇంచార్జి ప్రణవ్**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి నియోజకవర్గ ఇన్చార్జ్**



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ 30 వార్డు నుండి వంద మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని చందా రాజు అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

**నిస్వార్థ సేవకుడిగా పని చేస్తా..**

రెండుసార్లు జమ్మికుంట మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్ గా పని చేస్తున్న అనుభవం ఉందని రాజకీయాలకు అతీతంగా కులమతాలకు సంబంధం లేకుండా అందర్నీ కలుపుకొని పోయి సమస్యల పరిష్కారం చేయడమే తన లక్ష్యమని రాజు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే రోజుల్లో కూడా మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాజు తెలిపారు. మరొక సారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని నాయకుడిగా కాకుండా సేవకుడిగా సేవలు అందిస్తానని తెలిపారు.

# రోబోటిక్ విధానంతో మోకాళ్ల మార్పిడి సులభతరం

**మోకాళ్ల మార్పిడిపై అపోహలు వద్దు**

**రోబోటిక్ విధానంతో నూటికి, నూరు శాతం ఫలితం**

**డాక్టర్ సునిల్ దాచేపల్లి**



**కరీంనగర్, జనవరి 20(నినాదం):** మోకాళ్ల నొప్పులతో బాధపడే వారు శస్త్రచికిత్సపై ఉన్న అపోహలు, భయాలను వీడాలని యశోద హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ డాక్టర్ సునిల్ దాచేపల్లి సూచించారు. మంగళవారం నగరంలోని యశోద హాస్పిటల్ లో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశంలో డా సునీల్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఏటా 30 లక్షల మంది మోకాళ్ల మార్పిడి చేయించుకుంటున్నారని, ఇది అత్యంత విజయవంతమైన చికిత్స అని తెలిపారు. నొప్పుల కోసం విపరీతంగా మందులు వాడితే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. సాంప్రదాయ విధానంతో పోలిస్తే రోబోటిక్ నీ రీప్లేస్మెంట్ సర్జరీలో నూటికి నూరు శాతం. ఫలితం ఉంటుందని స్పష్టం చేశారు. దీనివల్ల 30 నుంచి 40 ఏళ్ల వరకు మోకాళ్లు బలంగా ఉంటాయన్నారు. సర్జరీ చేసిన 4 గంటల్లోనే రోగి నడవచ్చని, 2, 3 రోజుల్లో ఇంటికి వెళ్లవచ్చని చెప్పారు. ఈ విధానంలో నొప్పి, రక్తస్రావం. తక్కువగా ఉంటుందన్నారు. ఇటీవల అరుణా భోరాకు . రోబోటిక్ సర్జరీ చేయించుకొని పూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. నొప్పులకు ఇచ్చే ఇంజక్షన్ ల తో తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది. ఆ ఇంజక్షన్ తీసుకున్న వారు సైతం తమ వద్ద చికిత్స తీసుకున్నట్లు తెలిపారు. ప్రతినెలా మూడో మంగళవారం. కరీంనగర్ యశోద హాస్పిటల్ లో అందుబాటులో ఉంటానని, బాధితులు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో రాజు, యశోద హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనసు గెలిచేవాడే నిజమైన నాయకుడు

**సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాలి**

**ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తా**

**23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముక్క వెంకన్న**



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** రాజకీయాన్ని వ్యాపారంగా మారుస్తున్న ఈ రోజుల్లో నిస్వార్థంగా సేవ చేసే నాయకుల లేరని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సమస్యలను పరిష్కరించే వ్యక్తిత్వం ఉన్న నాయకుడిని గెలిపిస్తే సేవకుడిగా పని చేయాలని ప్రముఖ వ్యాపారి 23 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముక్క వెంకన్న అన్నారు. వ్యాపార రంగంలో విశేష అనుభవం కలిగి వార్డు సమస్యల పై అవగాహన కలిగి గతంలో రాజకీయాలతో సంబంధాలు కలిగి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో తిరిగి మునిసిపల్ ఎన్నికల్లో 23వ వార్డు నుండి పోటీ చేయడానికి సిద్ధమైన వెంకన్న నినాదంతో మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, రాజకీయం వ్యాపారం కాకూడదని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి సమస్య పరిష్కారం దిశగా ముందుకు వెళితేనే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నాయకుడిగా స్థానం సంపాదించుకోవచ్చని ఆయన తెలిపారు. ఎన్నికలవేళ చుట్టపు చూపుగా వచ్చే నాయకులు కాదని వార్డు సమస్యలపై అవగాహన కలిగి వారికి అండగా నిలబడి సేవ చేస్తేనే నిజమైన నాయకుడిగా గుర్తింపు వస్తుందని తెలిపారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా**

స్థానిక మున్సిపల్ ఎన్నికలలో ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గెలిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని వెంకన్న ప్రజలను కోరారు. ఈ ప్రాంత బిడ్డగా వైశ్యుడిగా అందరికీ సుపరిచితుడైన తనను ఆదరించి మీ అమూల్యమైన ఓటుతో గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తానని అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటు పడతానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. తన కుటుంబం నుండి ఇంతకుముందు వార్డు సభ్యురాలుగా తన కోడలు నిలబడి కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తుందని అదే ఉత్సాహంతో ఇప్పుడు తాను కూడా వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా ఎన్నికల్లో నిలబడి గెలిచి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ప్రజల ముందుకు వస్తున్నానని సేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వస్తున్నానని ఈ విషయాన్ని వార్డు ప్రజలు గమనించి ఆశీర్వదిస్తే వారికి అందుబాటులో ఉంటానని వెంకన్న తెలిపారు.

# 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తంగేళ్ల స్వప్న

**అవకాశం ఇచ్చి గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తా**

**రాజకీయాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేస్తా**

**ఆశీర్వదించి గెలిపించండి వార్డు ప్రజలను కోరిన స్వప్న**



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తంగేళ్ల స్వప్న కృష్ణమోహన్ బరిలో ఉన్నారు. విద్యావంతురాలైన స్వప్న రాజకీయాల్లోకి రావాలని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే సంకల్పంతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూ వార్డు ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజకీయ నేపథ్యం కలిగిన తన కుటుంబం నుండి ఈసారి అవకాశం వచ్చిందని 12వ అవార్డు ప్రజలు తమ ఆడబిడ్డగా భావించి ఆశీర్వదించి ఒక అవకాశం కల్పిస్తే నిస్వార్థంగా సేవ చేస్తూ వారికి 24 గంటలు అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడంలేదని నిస్వార్థంగా నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో ఉండటం జరుగుతుందని ఆమె తెలిపారు. మెరుగైన సమాజం ఏర్పాడాలంటే సమస్యలపై అవగాహనతో పాటు ప్రజల మన్ననలు పొందాలని కుటిల రాజకీయాలకు దూరంగా ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేయాలని మీ ముందుకు వస్తున్నానని మీ బిడ్డకు మీ ఆశీర్వాదం అందించి ఆదరిస్తే గెలిచి మీకు అండగా ఉంటానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. 12వ వార్డులో పుట్టి పెరిగిన కుటుంబంలో ఉన్నానని ఇక్కడి స్థితిగతులపై పూర్తి అవగాహన ఉందని పార్టీలకు అతీతంగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే సేవకురాలిగా పని చేస్తానని ఆమె తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజీపడకుండా సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆమె చేతులెత్తి ప్రార్థించారు.

# అంగన్వాడీ పౌష్టికాహారం పక్కదారి

**గర్భిణులకు, చిన్న పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారంపై ఆరోపణలు**

**నిద్ర మత్తులో అధికారులు**



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** వీణవంక మండల కేంద్రంతో పాటు కనపర్తి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన పౌష్టికాహారం వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీస్తోంది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించే బియ్యం, పప్పులు, గుడ్లు తదితర పౌష్టికాహారం అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొంతమంది అంగన్వాడీ కేంద్రాల్లో సరుకులు పూర్తిగా అందకపోవడం, మరికొన్ని చోట్ల నాణ్యత లోపించడంతో చిన్నారుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీలు లేకపోవడం, ఫిర్యాదులు వచ్చినా స్పందించకపోవడం వల్లే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపి స్తున్నారు. గర్భిణీ మహిళలు, చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నా అధికారులు నిద్ర మత్తులో ఉన్నారని మండిపడుతు న్నారు. ఈ అంశంపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, పౌష్టికాహారం పక్కదారి పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి



**ధర్మపురి ప్రతినిధి జనవరి 20 (నినాదం):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థాన సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోనున్న నేపథ్యంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ , ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి ఏర్పాట్లను మంత్రి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు.

## పారిశుధ్య కార్మికులకు గ్లవ్స్ వితరణ



**వెల్గటూర్,జనవరి20(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు పని వేళల్లో అవసరమయ్యే గ్లవ్ లను అందించి మండల కాంగ్రెస్ నాయకులు మేరుగు నరేష్ తన ఉదారత చాటుకున్నారు. వీధులను శుభ్రం చేసే పనిలో చేతులకు గ్లవ్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఇట్టి విషయంలో సహాయం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు నరేష్ ను అడగగా.. వెంటనే స్పందించి తమకు గ్లవ్స్ అందజేశారని కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన బోర్ మోటర్ ప్రారంభించిన సర్పంచ్



**వెల్గటూర్,జనవరి20(నినాదం న్యూస్):** మండలంలోని రాజక్కపల్లి గ్రామంలో నూతన బోర్ మోటర్ ను గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని జనతా కాలనీలో తరచూ కరెంట్ హెచ్చు తగ్గులతో కాలనీలో ఉన్న బావి మోటారు కాలిపోవడంతో కాలనీ వాసులు సమస్యను గ్రామసర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్య సాధనలో భాగంగా గత శనివారం డీటీఆర్ ను కాలనీ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కరెంట్ హెచ్చు తగ్గుల సమస్య తప్పడంతో మంగళవారం కాలనీలో ఉన్న పెద్దభావిలో హై స్పీడ్ బావి మోటారు ను ప్రారంభించారు. దీనితో ఏళ్లుగా ఉన్న కరెంట్ సమస్యతో పాటు నీటి సమస్య కూడా గ్రామ సర్పంచ్ తీర్చారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు కాలనీ వాసులు సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం కు శాలువతో సన్మానించి సత్కరించారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్రి పోచయ్య, వార్డు సభ్యులు బోడకుంటి తిరుపతి, బొడ్డు రమేష్, కొల్లూరి మమత జితేందర్, బోడకుంటి శారాధ పోచయ్య, కాలనీవాసులు తాటి నాగరాజు,మర్రి లక్ష్మీరాజశీ,లచ్చయ్య,కుశనపెల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఛాయాచిత్రం ఒక మధుర జ్ఞాపకం





**ఫోటోగ్రఫీలో రాణిస్తున్న బండి కళ్యాణ్**

**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** ఒక ఛాయ చిత్రం మధుర జ్ఞాపకమని తరాలు మారిన అప్పటి ఛాయాచిత్రం నేటి మధుర జ్ఞాపకం అని అలాంటి జ్ఞాపకాలను ప్రజలకు అందిస్తూ ఫోటోగ్రఫీలో తనకంటూ ప్రత్యేకత చాటు కుంటున్నాడు బండి కళ్యాణ్. జమ్మికుంట పట్టణానికి చెందిన బండి కళ్యాణ్ అనే యువకుడు ఫోటోగ్రఫీ పై మక్కువతో ఆ రంగంలో స్థిరపడి గత ఆరు సంవత్సరాలుగా ఎన్నో మధురమైన ఫోటోలను తీస్తూ ప్రజల మనసులను దోచుకుంటున్నారు. ఇటీవల అయినవోలు జాతరలో తీసిన కొన్ని ఫోటోలను ఆయన ప్రజలకు చేరవే యాలనే సంకల్పంతో వాటిని ఆవిష్కరించారు. ప్రకృతి సౌందర్యాన్ని తన కెమెరాలో బంధిస్తూ మనసుకు తాకేలా ఫోటోలు తీయడం ఆయన ప్రత్యేకత. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ పై మక్కువతో గత ఆరు సంవత్సరాలుగా ఎన్నో వివాహాలకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ చేశానని నేచర్ ఫోటోగ్రఫీ తెలంగాణ కల్చర్ ఫోటోగ్రఫీ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎన్నో ఫోటోలను అద్భుతంగా తీయడం తనకు తీయటి అనుభూతిని కలిగిస్తుందని తెలిపారు. సహజంగా తీసే ఫోటోలకు మంచి గుర్తింపు లభిస్తుందని నేటి పోటీ ప్రపంచంలో ఫోటోగ్రఫీ వృత్తి కత్తి మీద సాములాగా మారిందని అయినప్పటికీ దానిపై ఉన్న మక్కువతో అదే వృత్తిలో కొనసాగుతున్నానని తెలిపారు. భవిష్యత్తులో ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకోవడమే లక్ష్యంగా ఇంకా నాణ్యమైన సహజ సిద్ధమైన ఫోటోలను తీస్తూ ముందుకు కొనసాగుతానని తెలిపారు.

# టిటియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈవో హేమలత



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** తెలంగాణ టీచర్స్ యూనియన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట ఎంఆర్సీ వద్ద టిటియు 2026 క్యాలెండర్ ను జమ్మికుంట మండల విద్యాధికారి శ్రీమతి హేమలత చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుటలో టిటియు సంఘం ముందు ఉంటుందని, పదవ తరగతి ఫలితాల్లో జమ్మికుంట మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపాలని, మండల పరిషత్ పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని 3 వ తరగతి విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) జమ్మికుంట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్, తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల యొక్క అన్ని రకాల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, ఉద్యోగులందరికీ పిఆర్సీ అమలు చేయాలని, ఉపాధ్యాయులు ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, జిపిఎఫ్ లోన్లు, టీఎస్ జిఎల్ఐ లోన్లు వెంటనే క్లియర్ చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

**కళ్లున్న కబోదిలు బిఆర్ఎస్, బీజేపీ నాయకులు**

**కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా, జరుగుతలేదని అంటున్నారు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జనవరి 20(నినాదం):** పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. రేకుర్తి 20 వ డివిజన్ లో 10 లక్షలతో యుజిడి పైపు లైన్ మరియు రోడ్డు ఫార్మేషన్ పనులు ప్రారంభించారు. శాషామహల 37 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా బిఆర్ఎస్,బీజేపీ నాయకులకు కనిపిస్తలేదని కళ్ళున్న కబోదిల్లా మాట్లాడుతు న్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్,లయక్ ఖాద్రి,అబ్దుల్ రహమాన్,నిహాల్ అహ్మద్ అస్తపురం రమేష్,అస్తపురం తిరుమల,వెన్నంరజితా రెడ్డి,పర్వతం మల్లేశం,జక్కుల మల్లేశం,గంగిపెల్లి సంపత్,ఆవూరి లత,కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్, జనవరి 20(నినాదం):** బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన బీసీ యువజన సంఘం క్యాలెండర్ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం హైదరాబాద్లోని తమ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీ యువత ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక, రాజకీయ, విద్యా రంగాల్లో మరింత చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చేపడుతున్న కార్యక్రమాలు యువతలో అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రశంసించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో బీసీ యువత హక్కుల సాధన కోసం సంఘం మరిన్ని సమాజిక ఉద్యమ కార్యక్రమాలు చేపడుతుందని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా తక్కళ్ళపెల్లి రవీందర్ రావు



**నర్సంపేట జనవరి 20 (నినాదం):** బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా తక్కళ్ళపెల్లి రవీందర్ రావు నియామకమయ్యారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఖానాపురం మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నేత తక్కళ్ళపెల్లి రవీందర్ రావుని నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లా మనోహర్ రెడ్డి , మునిగాల వెంకటరెడ్డి,డా.విద్యాసాగర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారయణ ,ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య ,మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గొనెయువరాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 24న చలో కోదాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కోదాడ,జనవరి20(నినాదం):** జనవరి 24న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో కోదాడ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. కోదాడ మండలం నల్లమండ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అక్రమ కేసులకు గురైన బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.మండల నాయకులు ముత్తవరపు రమేష్,పొట్ట విజయ కిరణ్,గుడిపూడి శ్రీకాంత్,బట్టు కోటేశ్వరరావు,షేక్ అబ్దుల్ నబీ,యరమాల శ్రీను,పోట్ల సతీష్, నల్లపాటిశ్రీనివాసరావు, పర్స హరి,పోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో

## సామూహిక కుంకుమార్చనలు



**మిర్యాలగూడ, జనవరి 20 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలోనిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దివ్యహిత మహా కుంభాభిషేకమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు (మంగళవారం) ఉదయం 4 గంటలకు శ్రీ మహాగణపతి శ్రీ వాసవి మాతలకుపంచామృతాభిషేకములు వేద పండితులు ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ ఇదుకుళ్ళ జగదీష్ శ్రావణి, కర్నాటి రమేష్, తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి లచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం చందన అలంకారంలో శ్రీ వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు,ఆర్యవైశ్య దంపతులచే సామూహిక కుంకు మార్చనలు .మూల మంత్ర హోమములు ఘనంగా నిర్వహించారు. అనంతరంమహా పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల కుంకుమార్చనలు, మహా మంగళ హారతి, పల్లకి సేవ, ఉయ్యాల సేవ కార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 23 వరకు దేవాలయంలో జరుగు విశేష పూజ కార్యక్రమాల వివరాలను వివరించారు.

# రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత

**ప్రమాద బాధితులకు సకాలంలో సాయం చేయాలి**

**బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి స్పీడ్‌గన్లు ఏర్పాటు చేస్తం**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రమాదాలను నివారించి ప్రమాదాల బారిన పడిన వారికి సకాలంలో సహాయం చేసి ప్రాణదానం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అరివ్ అలైవ్ ఛాంపియన్ – 2026" కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మీడియా అవుట్‌రీచ్ డే కార్యక్రమాన్ని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలో నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించామని రోడ్లపై అతివేగంగా వెళ్లే వాళ్లకు స్పీడ్ గన్ అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అంతిమంగా ముఖ్యంగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 2 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, అందులో దాదాపు 50 వేల మంది సకాలంలో వైద్య సహాయం అందకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాల మేరకు జనవరి మాసం మొత్తం దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని, ఇది 13 జనవరి 2026 నుండి 24 జనవరి 2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించకపోవడం వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రమాద స్థలంలో ఉన్న పాదచారులు లేదా వాహనదారులు, పోలీసులు ప్రశ్నిస్తారు, కోర్టులకు పిలుస్తారు అనే భయంతో సహాయం చేయడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం – సెక్షన్ 134 ద్వారా గుడ్ సమరిటన్‌లకు పూర్తి రక్షణ కల్పించిందని, ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారి వివరాలను పోలీసులు అడగరాదని, కోర్టులకు హాజరు కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గోల్డెన్ అవర్‌లో స్వచ్ఛందంగా రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి “గుడ్ సమరిటన్” బిరుదుతో పాటు రూ.25,000 నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు. ఒక వ్యక్తి ఒక సంవత్సరంలో గరిష్టంగా ఐదు సార్లు ఈ బహుమతిని పొందవచ్చుని అన్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో ఎంపికైన గుడ్ సమరిటన్‌లలో నుంచి మూడు పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయగా, ఎంపికైన వారికి కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష నగదు బహుమతి జాతీయ అవార్డు అందజేస్తుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుల్లో వివిధ శాఖల అధికారులతో పాటు లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, బొగ్గు లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడుతాయి






**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడల పోటీలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లిలో టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్‌లతో కలిసి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు బారిన పడకుండా, క్రీడలపై దృష్టి సారించి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవాలని కోరారు. క్రీడలు క్రమశిక్షణ, సహనం, ఐక్యతను పెంపొందించి సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం కప్ క్రీడల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**మహదేవపూర్ జనవరి 20, (నినాదం):** ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సంఘ భవనంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మహిళలు లలిత సహస్ర పారాయణం పటించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, ఆకుల రామదాసు, ప్రధాన కార్యదర్శి ముక్తి మనోజ్ ,కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్‌తో పాటు ఆర్య వైశ్యులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలి

**ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 20 (నినాదం) :** వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కే .నరసింహ ఆదేశాల మేరకు పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద అరైవ్ ఆ లైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలన్నదే తమ సంకల్పమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం మత్తులో వాహనాలు నడపరాదని సూచించారు. జిల్లాలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తామని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గొల్ల కురుమలు ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదగాలి

**డాక్టర్ కావటి విజయ్**




**నర్సంపేట, జనవరి20 (నినాదం):** గొల్ల కురుమలు ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదగాలంటే విద్యతోటె సాధ్యమవుతుందని డాక్టర్ కావటి విజయ్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని రిసార్ట్‌లో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా క్యాలెండర్‌ను గొల్ల కురుమలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ కావటి విజయ్ మాట్లాడుతూ గొల్ల కురుమలు ఉన్నత విద్యను అభ్యసించడంలో వెనకడుగు వేస్తున్నారని, విద్య తోటే సమాజంలో అన్ని విధాల గౌరవాలు ఏర్పడతాయని అన్నారు. వృత్తి తో పాటు, పిల్లలను ఉన్నత చదువు చదివించాలని గొల్ల కురుమలకు సూచించారు. ఆరోగ్యకరమైన సమస్యలు ఉంటే తెలియజేయండి సాధ్యమైనంత వరకు సహకరిస్తానని తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలు రాజకీయంగా ఎదగడం కోసం ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్లాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గొల్లకురుమలు ఐక్యమై తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చవ్వ బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు రాజులపాటి సూరయ్య , జక్క రవి , బోళ్ల భూపాల్ , దాడి రాజు,కోరే యాదగిరి, సర్పంచ్ లు ఆబోతు శ్రీలత అశోక్ , తొర్రి పద్మ , మైల కుమారస్వామి , కూకట్ల రవి, బుస నరసయ్య , ఉప సర్పంచ్ లు గాదం రాజ్ కుమార్ ,బండి హరీష్ ,కత్తుల సదానందం వార్డు సభ్యులు సంఘం నాయకులు బుడుగుండ కుమార్ పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బీసీ ఓటర్లు మేల్కోవాలి : ఉప్పల సతీష్**



**దోర్నకల్/మరిపెడ జనవరి 20(నినాదం):** బీసీ కుల వృత్తిదారులకు పురపాలిక ఎన్నికల్లో ఒక్క వార్డు కౌన్సిలర్ స్థానం కేటాయించని కాంగ్రెస్ పార్టీ బీసీలు తగిన గుణ పాఠం చెప్పాలని బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల సతీష్ పిలుపు నిచ్చారు.గత పదేళ్ల కాలంలో బీసీల అభ్యున్నతికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తోడ్పాటు అందించారు.సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగా ల్లోనూ ప్రోత్సహించేల పలు పథకాలు అమలు చేశారని తెలిపారు.దేశ జనాభా లో 50శాతం పైగా ఉన్న బీసీలకు ఓ వైపు 42 శాతం అమలు చేస్తామని చెబుతూనే దోర్నకల్, మరిపెడ మున్సిపల్ కేంద్రాల్లో ఒక్కటి అంటే ఒక్క సీటు కౌన్సిలర్ స్థానం కేటాయించక పోవటం వారి ప్రజా పాలన పనితీరు కు అద్దం పడుతుందన్నారు.రానున్న పురపాలక ఎన్నికల్లో బీసీలు ఒక్క తాటి మీదకు వచ్చి కాంగ్రెస్ కు తగిన గుణ పాఠం చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మన కూరగాయలు మనమే పండించుకుందాం






**జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న**


**మహబూబాబాద్, జనవరి 20 (నినాదం):** మంగళవారం మరిపెడ, చిన్నగూడురు మండలాలలోని వివిధ గ్రామాలలో జిల్లా ఉద్యాన ఉ పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న పర్యటించారు. ఈ సందర్భంగా అధికారి రైతులతో జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న కూరగాయల సాగు విస్తీర్ణం రోజు తినే టమోటా, పచ్చి మిరప,ఉల్లి, వంగ, బెండ,బీర,కాకర, దోస, ఆకుకూరలు, అపుడప్పుడు తినే చిక్కుడు, గోరు చిక్కుడు, దొండ, చిలగడదుంప (మొరం గడ్డ), బంగాళా దుంప, చేమ గడ్డ, కంద, మునగ అరుదుగా తినే బీట్ రూట్, క్యారెట్, క్యాబేజ్, కాలీఫ్లవర్, ముల్లంగి కూరగాయల సాగులో నూతన, ఆధునిక పద్దతులు పాటించుతు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని అన్నారు. సాగు–షేడ్ నెట్ లలో, ట్రెల్లిస్, ఎగబాకించే పద్ధతి, పందిరి సాగు మొదలైన నూతన ఆధునిక పద్ధతులు. రైతులు నిత్యం ఆదాయం ఇచ్చే కూరగాయల పంటల సాగు వైపు మరలాలి. జిల్లాలో 5 వేల ఎకరాల పై చిలుకులో కూరగాయల సాగు చేస్తున్నారు. రైతులు కూరగాయల సాగుకు పలు రాయితీలు ఎకరానికి రూ.2100/– అంతర పంటల సాగుకు, ఎకరానికి రూ.10,000/– కూరగాయల నారు మొక్కలను సరఫరా రాయితీ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. టమాట పంటను యాసంగి కాలంలో రైతులు సాగుచేస్తున్నారు. రవాణాకు అనుగుణంగా నాలుగు ఐదురోజులు తాజాగా నిల్వ వుంటుంది. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటం వలన దిగుబడి ఆశాజనకంగా ఉంది. దిగుబడి అధికంగా రావడం వలన రైతులు ఆనందంగా ఉన్నారు. మార్కెట్ కూడా అందుబాటులో ఉండటం వలన రైతుకు మంచి ధర లభిస్తుంది. అధిక ఆదాయం కొరకు రైతులు టమాట ఉపఉత్పత్తులు అయిన టమాట పచ్చళ్ళు మరియు సాస్ ల తయారీలో ఉపయోగించి అదనపు ఆదాయం పొందవచ్చునని అన్నారు.

**టమాటతో లాభాలు, పోషకాలు**

సీజన్ లో దొరికే టమాట – అందానికి ఆరోగ్యానికి బాట విటమిన్లు ఏ, బీ, సీ, కే, కాల్షియం, పొటాషియం కలిగి ఉంటుంది. ఇందులో దొరికే లైకోఫిన్ యాంటి యాక్సిడెంట్‌గా పనిచేస్తుంది.దీనిలో ఉండే లెప్టిన్ అనే ప్రోటీన్ వల్ల శరీరం బరువు తగ్గుతుంది.కంటి సమస్యలు రాకుండా చేస్తుంది – దంతాలు పటిష్టంగా ఉంచుతుంది.మొటిమలు తగ్గిస్తుంది – చక్కర శాతం క్రమబద్ధీకరిస్తుంది.చర్మాన్ని శుభ్రపరుస్తుంది – మెరిపునిస్తుంది, యవ్వనంగా కనిపించేటట్లు చేస్తుంది.చర్మ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పిస్తుంది– బి.పి నియంత్రిస్తుంది. కొవ్వు తగ్గిస్తుంది.ప్రస్తుతం దొరికే టమాటను వినియోగించుకొని కూరలు, పచ్చడి, రసం, సాస్, జామ్, కెచప్ వంటివి తయారుచేసుకొని అధిక ప్రయోజనాలు పొందవచ్చునని అన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు.

## నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు





**దోర్నకల్/మరిపెడ, జనవరి 20(నినాదం):** డిజిపి ఆదేశాల మేరకు పది రోజుల పాటు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి విస్తృత ప్రచారం చేయాలని ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని ప్రజలలో తీసుకెళ్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఆరవ రోజున మీడియా మిత్రులతో మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎస్సై వీరభద్రరావు తెలిపారు.సీఐ రాజ్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. వాహనదారులకు రోడ్డు మరియు ట్రాఫిక్ విధానాలపై ప్రతిరోజు అవగాహన కల్పించడం జరుగుతుందని, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, స్టూడెంట్,ఇతర వ్యవస్థ వాళ్లను కలుపుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాన్ని గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల ప్రకారం ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలను నివారించడంపై కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు చేరే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ద్విచక్ర వాహన దారులు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి అతివేగంగా వెళ్లకుండా సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ రూల్స్ లపై విద్యార్థులతో కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదానికి గురికావద్దన్నారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై కోటేశ్వరరావు,ఏ ఎస్సై, కానిస్టేబుల్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలీల జీవన విధానంలో మార్పు తీసుకువస్తున్నం






**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోనే పద్మశాలీల జీవన విధానంను మార్చుటకు కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించడంతో పాటు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, సర్పంచ్ గా గెలుపొందిన పద్మశాలి కులస్తులను శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు. అనంతరం శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జ్యోతి ప్రజలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల జీవన విధానాన్ని పెంపొందించడం కోసం సిరిసిల్లలో చీరలను తయారు చేసేందుకు ఆర్డర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర ప్రాంతాలకు నేతన్నలు వలస వెళ్లి బ్రతకకుండా ఉండడం కోసం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద పద్మశాలి కులస్తులకు పెన్షన్ అందడంతో పాటు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు, వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో పద్మశాలీల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని అంతేకాకుండా అన్ని రంగాలలో పద్మశాలి కులస్తులు రాణించాలని కోరారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించబడిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘంలో పద్మశాలీలు అత్యధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లాలోని 12 మండలాలకు చెందిన పద్మశాలీలు హాజరుకాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. మండల అధ్యక్షులతో పాటు జిల్లా కార్యవర్గం కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్సాశివ శంకర్, రాష్ట్ర కనీస వేతన అమలు కమిటీ సభ్యులు బాసాని చంద్రప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల బాలరాజు, డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి ఆడెపు సంపత్, ఉపాధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, పట్టణ అధ్యక్షులు శేఖర్ నాని, జిల్లా యూత్ అధ్యక్షులు సామల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి కూచన కిషన్ ప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, సంఘ కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి సునీల్, అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు రాజేందర్, సంతోష్ కుమార్, ఇందిర, స్వాతి, మల్లేశ్వరి, సమ్మయ్య, శ్రీనివాస్, బాలు నాయక్, భరత్ ఆనంద్, శ్రీజ, తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. అలాగే, రాబోయే రోజుల్లో చేపట్టనున్న కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

## మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**మహాముత్తారం, జనవరి 20(నినాదం):** తక్కువ ధరకు వాహనాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన బొబ్బి వినోద్ కుమార్, మాదారం గ్రామానికి చెందిన పంతకాని సంజీవ్ లకు అశోక్ లీలాండ్ ట్రాలీ వాహనం, ట్రాక్టర్ ను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మత్స్య శాఖలో ఇప్పిస్తానని ములుగుపెల్లి గ్రామానికి చెందిన భూతం మధుకర్ డబ్బు తీసుకుని మోసం చేశాడని, బాధితులు ఇద్దరు నుండి లక్షా నలభై వేల రూపాయలు తీసుకున్నట్లు తెలిపారు. రెండేళ్లు గడిచినప్పటికీ డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితుడు బొబ్బిలి వినోద్ కుమార్ ఫిర్యాదు మేరకు భూతం మధుకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



## యువతకు అభినందనలు: కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 20 (నినాదం):**
కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణ కోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి. ప్రశాంత్ లకు సి.ఐ.ఎస్.ఎఫ్ లో, రావవవేని స్వప్న కు బి.ఎస్.ఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ గా ఉద్యోగులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 46వ డివిజన్ నుంచి కార్పొరేటర్ బరిలోకి బొల్లు రమేష్

### కార్పొరేటర్ అభ్యర్థిగా ముందుకొచ్చిన యువ నాయకుడు



**గోదావరిఖని, జనవరి 20 (నినాదం):**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఈ డివిజన్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా బొల్లు రమేష్ ముందుకొచ్చా రు. స్థానిక సమస్యలపై పట్టున్న నాయకుడిగా ఆయన పేరు డివిజన్‌లో చర్చనీయాంశంగా మారింది.ప్రజలతో నిత్యం మమేకమై ఉంటూ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే వ్యక్తిగా బొల్లు రమేష్‌కు గుర్తింపు ఉందని స్థానికులు అంటున్నారు. తాగు నీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలే డివిజన్ అభివృద్ధికి అడ్డంకిగా మారాయని, వీటికి శాశ్వత పరిష్కారం చూపడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. పదవులు కాదు ప్రజల విశ్వాసమే తన బలం అని పేర్కొన్న బొల్లు రమే ష్, అవకాశం ఇస్తే 46వ డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.

## రామగుండం రీజియన్-1 సిహెచ్‌పీహెచ్ఎంఎస్ పిట్ కార్యదర్శిగా వరప్రసాద్ రావు



**గోదావరిఖని, జనవరి 20 (నినాదం) :**
రామగుండం రీజియన్ 1 సిహెచ్‌పీ విభాగానికి చెందిన కార్మికుడు డేగల వరప్రసాద్ రావు హెచ్ఎంఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ ఆయనకు కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వరప్రసాద్ రావును రామగుండం రీజియన్-1 సిహెచ్‌పీ పిట్ కార్యదర్శిగా నియమించారు.తనపై నమ్మకం ఉంచి యూనియన్ పదవి అప్పగించినందుకు రియాజ్ అహ్మద్‌కు వరప్రసాద్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు గాలి కిరణ్ కుమార్, శాఖ కార్యదర్శి పల్లె క్రాంతి, జీడీకే-2 పిట్ కార్యదర్శి రాంచందర్, ఓసీపీ-5 సహాయ పిట్ కార్యదర్శి సార్ల తిరుపతి, ఎస్టీపీటీ నాయకులు సాయి కృష్ణ, నర్సింగరావు, నోయెల్ రాజ్ పాల్గొని వరప్రసాద్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## భైంసాలో నిన్న జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

*ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులకు ఆదేశం*



**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) జనవరి 20.(నినాదం):**
నిన్న అర్ధరాత్రి భైంసా పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో సమీపంలో ఉన్న వంతెన పై జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఘటన సమాచారం అందగానే పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.గాయపడిన వారిని వెంటనే నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ఈ ప్రమాద స్థలాన్ని ఈరోజు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సందర్శించి, ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో వీలైనంత వరకు ప్రజలు ప్రయాణాలు తగ్గించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని సూచించారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, భైంసా ఇన్స్పెక్టర్ సాయి కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

### కాంగ్రెస్ ప్రభుత్వంలో

# మహిళలకు పెద్దపీట

- మహిళలను మహారాణులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రశ్నించండి
- వడ్డీ లేని రుణాలు 58 లక్షల రూపాయల చెక్కుల పంపిణి
- సంక్షేమ పథకాలను అందించడంలో దేశంలోనే ప్రథమం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్, జనవరి 20 (నినాదం):**
కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుం దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్పష్టం చేశారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఏ ర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు, వడ్డీ లేని రుణాలు 58, లక్షల 86, వేల470 రూపా యల విలువ గల చెక్కుల పంపిణీ, మున్సిపల్ ప రిధిలో ఇందిరమ్మ చీరలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాలు అ ధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధిని మ రిచి పాలన కొనసాగించిందని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించిన దాఖలాలు లేవని గ తంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలు అందించి వారిని ఉన్నత స్థితికి తీసుకువచ్చేలా కృషి చేశారని అ నంతరం వచ్చిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మహిళల ను సోదరీమణులనుమరిచిపోయిందనిఅన్నారు. మహిళలకు బతుకమ్మ పేరుతో అందించిన చీరల ను సోదరీమణులు ఏ ఒక్కరూ ధరించిన దాఖలా లు లేవని వారు ఇచ్చిన చీరలు ఎక్కడ కనిపించే ఓ ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు గర్వంగా తలెత్తుకునేలా ఉండే చీరలను పంపిణీ చేస్తున్నారని సూచించారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని తాము అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు అందిం చామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ను రెండు సంవత్సరాల కాలంలోనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చామని సూచించారు. దేశంలోనే ఐదు లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ప్రజలకు సన్న బియ్యం అందించిన ఏకైక రాష్ట్రం తెలంగా ణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని మహిళా సో దరీమణులు బతుకమ్మ ఆడిన అనంతరం చెరువులో నిమజ్జనం చేసేందుకు వెళ్లే ప్రాంతాన్ని కో ట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇ క్కడినుండి తరలించుకుపోయిన కార్యాలయా లను తిరిగి తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో ఆర్ అండ్ బిని ఎనిమిది కోట్ల రూపాయలతో అ భివృద్ధి చేస్తామని అన్నారు. సుల్తానాబాద్ పట్ట ణాన్ని అత్యంత ఆధునికరంగా సుందరీకరణ నగరంగా అభివృద్ధిపరచమన్నారు. గతంలో ఐదుసార్లు టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన పాపానికి సుల్తానాబాద్ ను భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే సంక్షేమ కార్యక్రమాలలో దూసుకు పోయామని తెలిపారు. మరో మూడు సంవత్సరాలు కాలం ఉందని,మరో ఐదు సంవత్సరాలు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలో ఉంటుం దని ప్రజలందరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అను కూలంగా అండగా వ్యవహరించాలన్నారు. అభి వృద్ధి పరచడం తన వద్దని ప్రశ్నించి అభివృద్ధిని కోరడం ప్రజలవంతని అభివృద్ధిపరిచేందుకే ముందుంటానని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోస పోవద్దని రానున్న మున్సిప ల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి విజయకేతనం ఎగురవేయాలని సూచించారు. అనంతరం వడ్డీ లేని రుణాలు 58 లక్షల 86,470 చెక్కును మహిళా గ్రూప్ సభ్యులకు అందించారు 146 గ్రూపులకు తిరిగి వచ్చినరుణాన్ని అందిం చారు 2023, 25 వరకు మహిళ శక్తి 528 సంఘా సభ్యులకు అందించారు అనంతరం మెప్మా ఆర్పీ లద్వారా సుమారు 1000 మంది మహిళలకు చీ రల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, తాసిల్దార్ బషీరోద్దీన్, మున్సి పల్ కమిషనర్ తిప్పరాజు రమే ష్, మెప్మా సీవో స్వరూప, బిరుదు సమత కృష్ణ,వేగోళం అబ్బయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, అంతటి పుష్పలత, మమ్మ ద్ నిషాద్ రఫీక్, అమీర్ శెట్టి రాజలింగం ముత్యాల రవీందర్ గరిగే శ్రీనివాస్ కుమార్ కిషోర్ న్యాతరి శ్యాం సుందర్ సిద్ధ తిరుపతి, దున్నపోతుల రాజ య్య,తొర్రికొండ ప్రభాకర్లతోపాటు కాంగ్రెస్ పార్టీనాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## గిరిజన మహిళపై దాడి హేయమైన చర్య

### సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 19.(నినాదం):**
రాజకీయ కక్షతో ఆదిమ గిరిజన (నాయక్ పోడ్) మహిళపై అత్యంత పాశవికంగా దాడి చేసి, వివస్త్రను చేసి అవమానించిన అగ్రకుల అహంకారి, బోరిగం గ్రామ సర్పంచ్ కోరేపల్లి మల్లికార్జున్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సాకి లక్ష్మణ్,మాజీ సర్పంచ్ సూరప్ సాయన్న, గిరిజన నాయకుడు భీమన్న మాట్లాడుతూ.. గత సర్పంచ్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వలేదన్న కక్షతో సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బాధితురాలు పోతరాజు చిన్నమ్మపై అమానుషంగా ప్రవర్తించారని మండిపడ్డారు. స్నానాల గదిలో ఉన్న మహిళను బలవంతంగా బయటకు ఈడ్చుకుంటూ వచ్చి, జుట్టు పట్టుకుని కొట్టడమే కాకుండా, "మేము రెడ్డిలము.. మాకే ఎదురు తిరుగుతావా?" అంటూ అత్యంత హీనంగా కులదూషణకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి సమయంలో బాధితురాలి మెడలో ఉన్న 18 తులాల బంగారు గొలుసును కూడా నిందితులే అపహరించారని, పక్కా పథకం ప్రకారమే ఈ ఘాతుకానికి తెగబడ్డారని వారు ఆరోపించారు. సర్పంచ్ పదవిలో ఉన్న వ్యక్తి ఒక మహిళా అని కూడా చూడకుండా ఇంతటి అరాచకానికి నాయకత్వం వహించడం అప్రజాస్వామికమని, బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగే హక్కు అతనికి లేదని వారు స్పష్టం చేశారు. నిందితులు నిత్యం బాధితుల ఇళ్లపైకి వచ్చి చంపేస్తామని బెదిరిస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు సర్పంచ్‌ను అరెస్ట్ చేయకపోవడం వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయని వారు ప్రశ్నించారు. అగ్రకుల అహంకారంతో గిరిజనులను వేధిస్తున్న మల్లికార్జున్ రెడ్డిని మరియు అతనికి సహకరించిన వారిని వెంటనే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డిని తక్షణమే పదవి నుండి సస్పెండ్ చేయాలని, బాధిత గిరిజన కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలని గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే, జిల్లావ్యాప్తంగా ఆదిమ గిరిజన సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. గిరిజన మహిళా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన నిందితులకు చట్టపరంగా కఠిన శిక్ష పడే వరకు తమ పోరాటం ఆపబోమని సూరప్ సాయన్న భీమన్న స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్ సాకి లక్ష్మణ్, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## వినికిడి యంత్రాలు అందించిన లయన్ నీలయ్య



**సుల్తానాబాద్, జనవరి 20 (నినాదం):**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినికిడి యంత్రాలను లయన్ వలస నిలయ్య అందించారు. మంగళవా రంలయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యం లో మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో జరిగిన కా ర్యక్రమంలో గత కొంత కాలంగా వినికిడి సమస్య లతో బాధపడుతున్న పూసాలకి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలు పిట్టల శారద, వద్దంటి శారద లకు జిల్లా చీఫ్ కో.ఆర్డినేటర్ లయన్ నీలయ్య త న సొంత ఖర్చు సుమారు 12 వేల రూపాయలతో రెండు వినికిడి యంత్రాలను క్లబ్ సభ్యులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వినికిడి యంత్ర గ్ర హీతలు లయన్స్ క్లబ్బుకు, నీలయ్యకు కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320 జి జి.ఈ.టి మి ట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కో.ఆర్డినేటర్ మాటే టి శ్రీనివాస్, పిట్టల వెంకటేశం లతోపాటు పలు వురు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

*నిర్మల్ జిల్లా కేంద్రంలో సంబరాలు చేసుకున్న బీజేపీ నేతలు*
*పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి*



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 20.(నినాదం):**
భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్ ను ఏకగ్రీవ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్,సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్ర కాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, తో పాటు పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 27 లోపు ఆలస్య రుసుముతో

## పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి-20(నినాదం):**
జనవరి 27 లోపు ఆలస్య రుసుము తో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2026 లో జరిగే పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్,ఫెయిల్ అయిన అభ్యర్థుల కోసం పరీక్షా ఫీజ్ ఆలస్య రుసుము 1000 రూపాయలతో కలిపి చెల్లించేందుకు జనవరి 27 వరకు మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు. మార్చి 2026:హాలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కావడానికి అర్హులని, అందువల్ల పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాలనుకునే ఫెయిల్ అయిన అభ్యర్థులు రెగ్యులర్ స్ట్రీమ్ అభ్యర్థులు చివరి అవకాశాన్ని ఉపయోగించుకొని నిబంధనలు ప్రకారం అవసరమైన రసమును చెల్లించి మార్చిలో జరిగే పరీక్షకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జనవరి 23న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి20(నినాదం)**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 23 శుక్రవారం రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 67 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,సేల్స్ ఎగ్జిక్యూటివ్ 60,ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ 4, హెచ్ఆర్ 2,ఆఫీస్ బాయ్ 1 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సేల్స్ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లమా,ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు అగ్రికల్చర్ బీఎస్సీ,హెచ్ఆర్ ఉద్యోగాలకు ఎంబీఏ,ఆఫీస్ బాయ్ పోస్ట్ లకు పదవ తరగతి,విద్య అర్హతలు కలిగిన వారు అర్హులు ఆసక్తి ఉన్నవారు జనవరి 23న ఉదయం 11 గంటల కు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూం నంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో,పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కొరకు 9908674056,8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలి


### అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 20 (నినాదం):**
ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై ఆర్డిఓ బి.గంగయ్య, సురేశ్ లతో కలిసి, కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండ లాల్లో, గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.హోటళ్లు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవ త్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని,ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మస్జిద్ సమీపంలో ఎక్క డైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలల,కళాశాలలో 2026-2027 ప్రవేశాల పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్,తహసిల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫక్రుద్దీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ అభిలాష అభిమన్



**నిర్మల్ ప్రతినిధి, (బాసర) జనవరి 19.(నినాదం):**
బాసరలో ఈనెల 23వ తేదీన నిర్వహించే వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాసరలో వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి అధికారులతో, బాసరలోని ఆలయ కార్యనిర్వాహక అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి ఏర్పాట్ల వివరాలను శాఖల వారి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి పండుగను పురస్కరించుకొని, బాసరకు వచ్చే భక్తులను సంఖ్యను ముందుగా అంచనా వేస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో ముస్తాబు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం, గోదావరి పుష్కర ఘాట్ లలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పుష్కర ఘాట్, రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రధాన ప్రాంతాల నుంచి భక్తుల రద్దీ మేరకు సరిపడినన్ని బస్సులు నడపాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన స్త్రీ, పురుష భక్తులకు వేరువేరుగా దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

**భక్తులకు ఏమాత్రం ఇబ్బందులు కలగకూడదు : ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వసంత పంచమి పర్వదినం రోజున, సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎక్కడ కూడా ఏమాత్రం అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీని అంచనా వేస్తూ తగ్గట్లుగా ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అక్షరాభ్యాస కార్యక్రమాలకు ఇబ్బందులు కలగకుండా తగినంత మంది పురోహితులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, దేవాలయ ఏఈవో సుదర్శన్ గౌడ్, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం

**UK NGO, కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు**

**ఉచితం మెడికల్ క్యాంపులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





**మధిర, ఫిబ్రవరి 20 (నినాదం):** షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయటం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర పట్టణంలో UK స్వచ్ఛంద సంస్థ, కృష్ణంరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా రోగులకు తెలియదని , పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని ఉచితం మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రసీద చిన్ననాటి నుంచి సేవా భావంతో తన నాన్నగారి పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీనటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహ సంబంధం ఉందని, కృష్ణంరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉంది వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు.యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణువద్ద చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు సమయం పడుతుంది కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సూర్య విక్రమాదిత్య, కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడికి నాంది నినాదం

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీరా రమేష్**



**కోదాడ, జనవరి 20 (నినాదం):** నూతన ఒరవడి సృష్టిస్తూ ,పాఠకులకు అర్థమయ్యే విధంగా వార్తలుఅందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న నినాదం పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి అని అజ్మీర తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీరా రమేష్ అన్నారు. నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను మంగళవారం ఆయన గ్రామంలో ఆయన ఆవిష్కరించారు. పేద వర్గాలకు బాసటగా అక్షర రూపంలో పత్రిక నిలబడుతుందని అన్నారు. పత్రిక భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

## యూత్ ఐడియాథాన్‌లో డీపీఎస్ విద్యార్థుల ప్రతిభ

- రైతుల కోసం 'ఫామ్ లింక్' యాప్ అభివృద్ధి
- ఏఐతో వ్యవసాయ మార్కెటింగ్‌కు కొత్త దారి
- వినూత్న ఆలోచనలకు ఐఐటీ ఢిల్లీలో ప్రశంసలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (హన్మకొండ):** పెండ్యాలలోని డీపీఎస్ వరంగల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక యూత్ ఐడియాథాన్ కార్యక్రమంలో తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఆదివారం ఐఐటీ ఢిల్లీలో థింక్ స్టార్టప్– సీబీఎస్ఈ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని చైర్మన్ వి. రవి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐడియాథాన్లో విద్యార్థులు మేధా పెండ్యాల, జోయా తహ్మీనా పాల్గొన్నారు. అధ్యాపకుడు కాసిపేట మనోజ్ రాజ్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'ఫామ్ లింక్' అనే ఏఐ ఆధారిత యాప్ను అభివృద్ధి చేశారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా మార్కెట్లతో అనుసంధానం చేసి, సరైన ధరలు పొందే అవకాశముంటుందని విద్యార్థులు వివరించారు. వినూత్న ఆలోచనతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్న ఈ ప్రాజెక్ట్కు దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, నిపుణుల నుంచి ప్రశంసలు లభించాయి. ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగ అభివృద్ధికి వినియోగించే దిశగా ఇది ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ వి.రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్నారెడ్డి తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.






## నిక్కచ్చయిన కథనాలకు... నిలువుటద్దం నినాదం

**జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య.. అట్టహాసంగా నినాదం క్యాలెండర్ ఆవిష్కరణ**

**జవహర్ నగర్, జనవరి 20 (నినాదం):** నిక్కచ్చి అయిన కథనాలకు నిలువుటద్దంగా నినాదం దినపత్రిక నిలుస్తుందని జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య అన్నారు. నినాదం దినపత్రిక 2026 సంవత్సరపు క్యాలెండర్ ని ప్రముఖుల మధ్య మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు ఒక బలమైన పునాదిగా నిలుస్తున్నాయని ఆ పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు గట్టిగా ఉంటుంది అలాగే పత్రికల్లో నిక్కచ్చితనం నిజాయితీ నికార్సైన వార్తలు ఉంటేనే ఆ పత్రిక జనాదరణ పొందుతుందని అటువంటి మేలైన పత్రిక నినాదం దినపత్రిక అని కొనియాడారు. నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగించడం అభినందనీయమని అనుక్షణం నినాదం దినపత్రిక ప్రజల పక్షంగా నిలబడడం ఒక విధానమైన నినాదం పత్రికకే చెల్లిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన పత్రికారంగం పటిష్టంగా ఉన్నప్పుడే సమాజం ప్రగతి పథంలో ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. పత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ పాలకులను అప్రమత్తం చేయడంలో పత్రికల పాత్ర నిష్పక్షపాతంగా ఉండాలని తెలిపారు. నినాదం పత్రిక అంటేనే నికార్సైన జర్నలిజానికి చిరునామగా మారిందని నినాదం కొన్ని సంవత్సరాలుగా సంచలనాత్మకమైన కథనాలను ప్రచురిస్తూ సమగ్రంగా వార్తలను ప్రజలకు చేరవేస్తుందని అసలైన నికార్సైన వార్తలతోరాణించడంఅభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన శైలిని కొనసాగిస్తూ ప్రజల్లో చిరకాలంగా నిలిచిపోయిన నినాదం పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, నరసింహ, తూటి శ్రీనివాసులు, లక్ష్మణ్, శ్రీధర్, నినాదం పత్రిక జర్నలిస్ట్ పందిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురించడం నినాదం ప్రత్యేకత

**మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్, జనవరి 20 (నినాదం)** సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని సేకరిస్తూ కూలంకషంగా ఆలోచించి నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురించడమే నినాదం పత్రిక ప్రత్యేకత అని బాచుపల్లి మాజీ సర్పంచ్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తెలిపారు. మంగళవారం బాచుపల్లి లోని ఏపీఎం కార్యాలయంలో ఆగం పాండు ముదిరాజ్ తన అనుచరులతో కలిసి నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నినాదం దినపత్రిక నిరంతరం నిష్పక్షపాతమైన వార్తలను సేకరించి ప్రచురించాలని సూచించారు. ఏ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉండకుండా స్వయం ప్రతిపత్తితో అన్ని పార్టీల వార్తలను సమన్యాయంతో ప్రచురించడం నినాదం పత్రిక నిజాయితీకి నిదర్శనం అన్నారు. రానున్న కాలంలో నినాదం దినపత్రిక మరింత అభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యలపై దృష్టిని కేంద్రీకరిస్తూ ప్రత్యేక కథనాలను ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నినాదం దినపత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ సంజీవరెడ్డి, పాండు అనుచరులు రంజిత్, రాజేష్, బాలు, జయంత్, తదితరులు పాల్గొన్నారు.



## వరుణ్‌తేజ్ మూవీ కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది.

NINADAM CINEMA

## బాబీ దర్శకత్వంలో చిరు తదుపరి సినిమా



ఓవైపు థియేటర్లలో 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్ర సందడి కొనసాగుతుండగా.. మరోవైపు చిరంజీవి తదుపరి చిత్ర పనులు చకచకా సాగిపోతున్నాయి. బాబీ దర్శకత్వంలో ముస్తాబు కానున్న ఈ సినిమా వచ్చే నెలలో లాంఛనంగా మొదలు కానుంది. మార్చి నుంచి చిరు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పుడీ చిత్ర కథాంశానికి సంబంధించి మరో ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది కూతురి సెంటిమెంట్‌తో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. దీంట్లో మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో అలరిస్తారని.. ఈ కథలో తన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

## అలాగైతే స్పెషల్ సాంగ్స్ అయినా ఓకే: రష్మిక




వరుస సినిమాలతోనే కాదు.. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ఎప్పుడూ దగ్గరగా ఉంటారు నటి రష్మిక. తాజాగా ఆమె ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. తనపై వచ్చిన రూమర్స్, తన సినిమాల గురించి పలు విషయాలను పంచుకున్నారు.

"నేను 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పని చేస్తున్నాను. ఎలాంటి భాషాపరమైన హద్దులు లేకుండా భిన్నమైన చిత్రాలను ఎంచుకుంటూ అలరిస్తున్నాను. ఇకపై కూడా అలానే ఉంటాను. అన్నిరకాల చిత్రాల్లో నటించాలని ఉంది. నేను హీరోయిన్‌ని. ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే నా పని. అందరికీ నచ్చే చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటా. అందుకే కమర్షియల్, లవ్ స్టోరీ, స్త్రీ ప్రాధాన్యం ఉన్న చిత్రాలు.. ఇలా అన్నీ అంగీకరిస్తాను. కొందరికి ప్రేమ కథలు ఇష్టం.. మరికొందరికి కమర్షియల్ చిత్రాలంటే ఇష్టం. వాళ్లందరి కోసమే వైవిధ్యమైన కథలను ఓకే చేస్తుంటాను"

"వ్యూస్‌తో డబ్బులు సంపాదించడం కోసం నెగెటివిటీ సృష్టించి కొందరు మనపై ఏదేదో రాస్తారు. వాళ్లకు నిజంగానే నాపై కోపం ఉండొచ్చు.. దానికి ఇంకాస్త యాడ్ చేసి రాస్తుంటారు. నిజాయతీగా చెప్పాలంటే అలాంటి వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. పోనీలే.. వాళ్లను కూడా బతకనీ అని వదిలేస్తా. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ కామన్. అందుకే అందరి పైనా వార్తలు వస్తూనే ఉంటాయి. ఏదోఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుంది అని అనుకుంటా. కానీ, ఇప్పటివరకూ ఎవరూ మారలేదు. ఒకప్పుడు రూమర్స్ విని ఎంతో బాధ పడేదాన్ని. ఇప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నా. జీవితంలో జరిగిన ప్రతి విషయం నుంచి ఏదోఒకటి నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నా" అని రష్మిక అన్నారు.

ఇక తన గురించి వచ్చే రూమర్స్‌లో ఒక దానిపై రష్మిక స్పష్టతనిచ్చారు. "ఇండస్ట్రీలో ఎక్కువ పారితోషికం తీసుకునే నటిని నేనే అని అందరూ అనుకుంటారు. అది అపోహ మాత్రమే. నేనేం హీరోని కాదు, ఎక్కువ తీసుకోవడానికి. అది నిజం అయితే బాగుండు అని నేనూ ఎదురుచూస్తున్నా.

నేను ప్రత్యేక పాటల్లోనూ నటించడానికి సిద్ధంగా ఉన్నా. కాకపోతే ఆ చిత్రంలో నేనే హీరోయిన్ అయి ఉండాలి. లేదంటే ఇండస్ట్రీలో ముగ్గురు దర్శకులు ఉన్నారు. వాళ్లు అడిగితే కచ్చితంగా లీడ్ రోల్ కాకపోయినా వాళ్ల సినిమాల్లో స్పెషల్ సాంగ్ చేస్తా" అని చెప్పారు. ఆ దర్శకులు ఎవరో మాత్రం ఆమె చెప్పలేదు.

## దృశ్యం-3 కోసం వెంకటేశ్ బిజీ



కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్‌గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్‌బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ దృశ్యం–3 కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ దృశ్యం–3తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు. ఇక ఇప్పటికే దృశ్యం–3 మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. అది ఏప్రిల్‌లో విడుదల కానుంది.

## దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల



దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార' . ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787